ఏనుగులను జూకు తరలించాలి

సీతానగరం-నవభూమి:ఏనుగుల గుంపును వచ్చిన చోటుకి లేదా జూకు తరలించాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డి వేణు కోరారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో విలేకరులతో మాట్లాడుతూ రెండురోజులుగా ఏను గుల గుంపు సంచరిస్తోందని,రెండేళ్ల కిందటకూడా మండలంలో ఏనుగుల గుంపు ప్రవే శించి పంటలను నాశనం చేసిందని తెలిపారు. పంటలు నష్టపోయిన రైతులకు నేటికీ నష్ట పరిహారంచెల్లించలేదని చెప్పారు. మూడు నెలల కిందట అప్పయ్యపేట వద్ద ఏను గుల జోన్ ఏర్పాటుచేసి ఏనుగులను సంరక్షిస్తామని అటవీశాఖ అధికారులు పనులు ప్రారంభిస్తే తమ పార్టీ అడుకుందని తెలిపారు.అటవీశాఖ అధికారులు గిరిజన, దళిత రైతులకు ఎటువంటి నష్టం కలగకుండా వారి భూములకు పట్టాలిప్పిస్తామని, మూడు ఎకరాల్లో కుంకి ఏనుగులను తీసుకొచ్చి వాటి ద్వారా మచ్చిక చేయించి ఏనుగుల సంరక్షణతో పాటు ఎక్కడ నుంచి వచ్చాయో అక్కడికి తరలిస్తామని మాట ఇచ్చారని గుర్తుచేశారు. నేటికీ కుంకి ఏనుగులు రాలేదని, ఇప్పుడు ఒడిశా నుంచి తప్పిపోయిన ఏనుగులను అప్పయ్యపేట తరలిస్తున్నట్లు ప్రజలు అనుమానిస్తున్నారన్నారు. ప్రజలకు ప్రాణ నష్టం, ఆస్తి, పంట నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.కార్యక్రమంలో మండల కార్యదర్శి రెడ్డి

ఈశ్వరరావు, మండల నాయకులు గవర వెంకటరమణ, పార్టీ సభ్యులు చందనపల్లి కృష్ణ, వై.రామారావులు పాల్గొన్నారు.

గంగమ్మ జాతరలలో పాల్గొన్న ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి

పెద్దపంజాణి నవభూమి న్యూస్ జూన్ 8 :పలమనేరు నియోజకవర్గం లోని పెద్దపంజాణి మండలం బసవరాజుకంట్రీగ గ్రామంలో జరిగిన గంగమ్మ జాతర్లకు పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి ఆదివారం హాజరయ్యారు. ఈ జాతరకు స్థానిక మండల తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఆయన అమ్మవారి పూజలో పాల్గొన్నారు. అదేవిధంగా పెద్దపంజాణి మండలంలోని బసవరాజు కంట్రిగలో జరిగిన గంగమ్మ జాతరలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సంతోషంగా ఉండేలా ఆ అమ్మవారి చల్లని చూపు మనపై చూపాలని ఆయన వేడుకున్నారు. జాతర నిర్వాహకులు ఆయన్ను ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమాలలో పెద్దపంజాణి మండల నాయకులు మురహరి రెడ్డి, చలపతి, భాను ప్రతాప్ రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలి

నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

నూతన ఫీనిక్స్ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో ఎంపీ,మంత్రి

నెల్లూరు,జూన్ 8,(నవభూమి):గతంతో పోలిస్తే నెల్లూరులో వైద్య సేవలు మెరుగుపడ్డాయని,వైద్యరంగంలో నెల్లూరు ప్రజలకు ఉత్తమ సేవలు అందించేలా హాస్పిటల్ యాజమాన్యాలు కృషి చేయాలని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం నెల్లూరు నగరంలోని బృందావనం ప్రాంతంలో నూతన ఫీనిక్స్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో మంత్రి నారాయణతో కలిసి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొని.. న్యూరాలజిస్ట్ డాక్టర్ వైష్ణవి, నియోనేటాలజిస్ట్ డాక్టర్ గోకుల్ కృష్ణన్ లతో కలసి అట్టహాసంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ 50 పడకల హాస్పిటల్‌లో మెదడు,వెన్నెముక,నరాలు,చిన్న పిల్లలు,పురిటి పిల్లల విభాగాలకు సంబంధించి వైద్యం అందిస్తున్నారన్నారు.న్యూరాలజిస్ట్ డాక్టర్ వైష్ణవి, నియోనేటాలజిస్ట్ డాక్టర్ గోకుల్ కృష్ణన్‌ను అభినందించారు.వైష్ణవి తల్లిదండ్రులు డాక్టర్ పెంచలయ్య, నిర్మల... జిల్లా స్థాయిలో మంచి వైద్య సేవలు అందించారన్నారు.నరాలు, బ్రెయిన్‌కు సంబంధించి మెరుగైన వైద్య సదుపాయాలు ఈ హాస్పిటల్ లో ఉన్నాయన్నారు.గతంతో పోల్చితే నెల్లూరు జిల్లాలో వైద్య సదుపాయాలు మెరుగుపడ్డాయని,కొత్త ట్రీట్మెంట్ అందుబాటులోకి వచ్చాయన్నారు.అత్యవసరమైన ట్రీట్‌మెంట్స్‌ను తక్కువ ధరలకే అందుబాటులోకి తీసుకోరావాలన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ డాక్టర్లు, బంధుమిత్రులు,హాస్పిటల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

మాడుగులలో నేడు యోగాంధ్ర ర్యాలీ

మాడుగుల జూన్ 9 నవభూమి :మాడుగుల : మండల కేంద్రం మాడుగులలో స్థానిక బస్టాండ్ ఆవరణలో ఈ రోజు ఉదయం యోగంధ్ర ర్యాలీ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కె.అప్పారావు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు.కాబట్టి ఈ కార్యక్రమానికి ఎంపీపీ , జడ్పీటీసీ లు , ఎంపీటీసీ లు , సర్పంచులు , పంచాయితీ కార్యదర్శులు , సచివాలయం సిబ్బంది , ప్రభుత్వ అధికారులు , స్థానిక ప్రజలు తదితరులు హాజరయ్యి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

చేయూత ఆధ్వర్యంలో పేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

దెందులూరు జూన్ 8 నవభూమి :ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అనే ఏకైక నినాదంతో ప్రతి ఒక్కరికి కూడు గుడ్డ నివాసం ఉండాలనే ఉద్దేశంతో తనకున్న దాంట్లోనే నలుగురికి సహాయం చేస్తూ ప్రతినెల ఒక పేద కుటుంబానికి బియ్యం నిత్య సరుకులు ఆర్థిక సహాయం అందిస్తూ చేత సంస్థ ద్వారా ముందుకు వెళ్లడం జరుగుతుందని చేయూత సంస్థ సభ్యులు తెలిపారు. ఆదివారం దెందులూరు మండలం లోని గోపన్నపాలెం కు చెందిన పసుపులేటి కుమారి 58 సంత్సరాలు.గత కొంతకాలంగా ఈమె కాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు.భర్త లేరు. ఒక అబ్బాయి హోటల్ లో పని చేస్తున్నాడు. స్వంత ఇల్లు కూడా లేదు. అద్దె ఇంట్లో ఉంటున్నారు. ఈ ఫ్యామిలి ఈ నెల సహాయం చెయ్యాలని ఎంమన కమిటీ మెంబెర్స్ నిర్ణయంచడం జరిగింది చేయూత సంస్థ సభ్యులు ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి బియ్యం నిత్యవసర సరుకులు కొంత ఆర్థిక సహాయాన్ని చేయూత స్వచ్ఛంద సంస్థ సభ్యులు మేక లక్ష్మీనారాయణ, ఎం నాగార్జున రావు, ఎం లక్ష్మణరావు, వి రాజేంద్ర, ఈ శరత్ బాబు, జి దుర్గారావు, ఆర్ మహేష్, ఏనుగు రామకృష్ణ, తాతా సూరిబాబు కలిసి ఆమెకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చేయూత సంస్థ సభ్యులు ఉన్నారు.

పలు శుభకార్యాలలో పాల్గొన్న దెందులూరు ఎమ్మెల్యే దంపతులు, జనసేన నాయకులు

దెందులూరు జూన్ 8 నవభూమి :దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గాలాయగూడెం తెలుగుదేశం నాయకులు పూజారి రామచంద్రరావు(ఠాగూర్) ఆహ్వానం మేరకు వారి మనుమడు కార్తికేయ సాయి పుట్టిన రోజు వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ శ్రీమతి చింతమనేని రాధమ్మ, దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ జనసేన నాయకులు కొఠారు ఆదిశేషు,కొఠారు లక్ష్మీ దంపతులు శుభకార్యాలలో పాల్గొని వారి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేగివాడ గ్రామానికి చెందిన టిడిపి కీలక నేత కొనకళ్ళ శివమణి గౌడ్, జోగన్నపాలెం సాహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు డాక్టర్ పసుమర్తి మధుబాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత తాతా సత్యనారాయణ, గాలాయిగూడెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూజారి శ్రీనివాసరావు, పోతునూరు సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు బొడ్డేటి మోహన్ బాబు, గాలాయగూడెం సహకార సంఘం బ్యాంకు అధ్యక్షులు జనసేన ముఖ్య నాయకులు పూజారి వెంకటరత్నం నాయుడు, మిల్లు బాబు యువసేన దెందులూరు మండల అధ్యక్షులు బోర్రాచందు, టిడిపి నాయకులు బిల్లా వీర్రాజు, టిడిపి నాయి బ్రాహ్మణ సాధికార

సమితి దెందులూరు నియోజకవర్గం అధ్యక్షులు కొప్పాక వెంకటేశ్వరరావు కొండ,గాలాయగూడెం టిడిపి నేత వీరంకి రామకృష్ణ, దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మద్ద దయానంద రాజు, పూజారి సీతారాం, తిరిగి యువత నాయకుడు దోరేపల్లి రమేష్, పూజారి రాజశేఖర్, నాలుగు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జనసేన భాజపా సీనియర్ నాయకులు మండూరి బుజ్జి గోపాల్ పలువురు నాయకులు పూజారి రామచంద్రరావు ఠాగూర్ మనవడు కార్తికేయ సాయి కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

1952 ట్రైబల్ పాలసీ ప్రకారం వెంటనే ఏజెన్సీ ఉద్యోగ నియామక చట్టం చేయాలి

◆ మెగా డిఎస్సిలో ఏజెన్సీ పోస్టు మినహాయించి ప్రత్యేక ఏజెన్సీ డిఎస్సితో భర్తీ చేయాలి

◆ ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ - ఆంధ్రప్రదేశ్

చింతూరు నవభూమి :చింతూరు ఐటిడిఏ వద్ద ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఎసి చింతూరు డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలలో 25వ రోజు తెలంగాణ రాష్ట్ర భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కారం రాజారావు ప్రారంభించగా ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మడివి నెర్రూ నేతృత్వంలో - రాష్ట్ర, ఏఎస్ఆర్ జిల్లా బాధ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కారం రాజారావు మాట్లాడుతూ... 1950 లో భారత రాజ్యాంగాన్ని అమలులోకి తీసుకున్న వెంటనే ఆదివాసి ప్రాంతాల పరిపాలన విధానం కోసం కేంద్రం 1952 లో నే ట్రైబల్ పాలసీని ప్రకటించడం జరిగింది. అందులో భాగంగా స్వయం పాలన, స్వయం నిర్ణయ అధికారం కోసం స్థానిక ఉద్యోగాలు స్థానిక సంస్థల, రాజకీయ పదవులు స్థానిక ఆదివాసీలకే కేటాయించడం అనేది విధాన నిర్ణయం. అందులో భాగంగానే ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీలకే స్థానిక ఉద్యోగాలన్నీ కేటాయించడం జరుగుతూ వచ్చింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఉద్యోగాలు స్థానిక ఆదివాసులకు కేటాయించే విధానాన్ని రూపొందించే కృషిని హర్షిస్తున్నాం అన్నారు. ప్రభుత్వ హామీని వెంటనే ఏజెన్సీ ఉద్యోగాల నియామక చట్టం చేసి అమలు చేయాలని, మెగా డీఎస్సీ లోని ఏజెన్సీ ఉద్యోగాలను మినహాయించి ప్రత్యేక ఏజెన్సీ డిఎస్సీతో భర్తీ చేయాలనే ఆంధ్రప్రదేశ్ ఆదివాసి సమాజ డిమాండ్ ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని కోరారు. ఈ దీక్షలను ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ తోడం దేశయ్య, ఏ వి ఎస్ పి సీనియర్ నాయకులు ఊకే రాంప్రసాద్, జోడే నాగేశ్వర్రావు, కుంజా భీస్మారావు, పులి కన్నారావు, సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కారం దారయ్య, ఏఎస్ఆర్ జిల్లా మహిళా ఉపాధ్యక్షులు సవలం శాంతి, జిల్లా కార్యదర్శి తోడం కోటేశ్వరరావు, మహిళా సెక్రెటరీ బాబు లక్ష్మి, సహాయ కోశాధికారి మడకం లక్ష్మణ్, మడవి సాయి, మడివి మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్‌సిఆర్‌ఏ రెన్యువల్ చేసేంతవరకు పాదయాత్ర చేస్తా

◆ ప్రజలు సంపూర్ణంగా మద్దతిస్తున్నారు ◆ ఆర్డిటి సంస్థ కోసం అరెస్టు కైనా సిద్ధమే ◆ మాజీ ఎంపీ తలారి రంగయ్య

అనంతపురం జూన్ 08నవభూమి :ఆర్డిటి సంస్థ అనంతపురం ఉమ్మడి జిల్లాలో 1969 సంవత్సరం నుంచి ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్, ఆయన సతీమణి అన్నె ఫెర్రర్లు ప్రజలకు అనేక సేవలు అందిస్తున్నారు. 1969 సంవత్సరంలో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ అనంతపూర్ జిల్లా కేంద్రంలో ఆర్డిటి సంస్థను ఏర్పాటుచేసి దేశ విదేశాలనుంచి వచ్చే నిధులతో అనంతపురం ఉమ్మడి జిల్లాలో పేద ప్రజలకు కావాల్సిన కనీస సౌకర్యాలైన కూడు ,గూడు గుడ్డ కల్పిస్తూ పేద ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నారు. అయితే ఇటీవల కేంద్ర ప్రభుత్వం విదేశాల నుంచి వచ్చే నిధులు ఆర్డిటి సంస్థ కు రాకుండా ఫారెన్ కంట్రీస్ రెగ్యులేషన్ యాక్టును రద్దు చేశారని అందువల్ల ఆర్డిటి సంస్థ చేసే సంక్షేమ కార్యక్రమాలకు అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం కలుగుతోందని ఎఫ్ సి ఆర్ ఏ ను రెన్యువల్ చేసేంతవరకు తమ పోరాటం ఆగదని అవసరమైతే ఆర్డిటి సంస్థ కోసం జైలు కెళ్ళడానికైనా తాను సిద్ధమేనని మాజీ ఎంపీ తలారి రంగయ్య స్పష్టం చేశారు. ఆర్డిటి పరిరక్షణ కోసం మాజీ ఎంపీ తలారి రంగయ్య గత నాలుగు రోజుల నుంచి కళ్యాణ్ దుర్గం నియోజవర్గంలో గొంచి తాండ గ్రామం నుంచి పాదయాత్ర చేపట్టారు. నాలుగో రోజు పాదయాత్ర కళ్యాణ్ దుర్గం నియోజవర్గం బ్రహ్మసముద్రం మండలం సూగేపల్లి గ్రామం నుంచి ప్రారంభమైంది. కళ్యాణ్ దుర్గం నియోజవర్గంలో ప్రతి గ్రామంలో మాజీ ఎంపీ తలారి రంగయ్యకు ప్రజలు ఆర్డిటి సంస్థ లబ్ధిదారులు ఘన స్వాగతం పలుకుతున్నారు. ఆర్డిటి సంస్థ లబ్ధిదారులు జిల్లాలో తమ ప్రాంతంలో ఆర్డిటి సంస్థ ఉంటేనే ప్రజలు అభివృద్ధి చెందుతారని ప్రజలు మనుగడ సాధిస్తారని పేద ప్రజలు బడుగు బలహీనవర్గాలు అభివృద్ధి చెందాలంటే ఒక్క ఆర్డిటి సంస్థ సాధ్యమంటూ ప్రజలంతా ఆర్డిటి సంస్థకు మద్దతు ఇస్తూ తలారి రంగయ్య చేస్తున్న పాదయాత్రకు సంఘీభావం తెలుపుతున్నారు. వేలాదిమంది ప్రజలు లబ్ధిదారులు ఆయన వెంట నడుస్తూ తమ నిరసనను తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ ఆర్డిటి సంస్థ పేద ప్రజల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అందించడంతోపాటు గ్రామాలలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారన్నారు. గ్రామాల్లో పేద బడుగు బలహీన వర్గాలకు గృహ నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటివరకు దాదాపు లక్ష మంది లబ్ధిదారులకు ఇల్లు నిర్మించి ఇవ్వడం జరిగిందన్నారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే ఆర్డిటి సంస్థ లక్ష్యమన్నారు. 1969 సంవత్సరంలో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్, ఆయన సతీమణి అన్నే ఫెర్రర్ 20000 కిలోమీటర్లు దాటి అనంతపురం జిల్లాలో అడుగుపెట్టి ఆర్డిటి సంస్థ ను ఏర్పాటుచేసి ప్రతి గ్రామంలో పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. లక్షలాది మంది విద్యార్థులకు చదువులు చెప్పించి వారు ఉన్నత చదువులు చదవడానికి ఆర్డిటి సంస్థ సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు. ముఖ్యంగా జిల్లాలో ప్రజలు కరువుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ఆర్డిటి సంస్థ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టి ప్రజలకు పనులు కల్పించడం జరిగిందన్నారు. అలాగే జిల్లాలో బత్తలపల్లి, కనెకల్లు, కళ్యాణ్ దుర్గం ప్రాంతాల్లో ఆస్పత్రులను నిర్మించి లక్షలాదిమంది పేద రోగులకు ఉచితంగా వైద్యం అందించడం జరిగిందన్నారు. లక్షలాదిమంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఆర్ డి టి సంస్థ ఎంతో కృషి చేసిందన్నారు. అనంతపురం ఉమ్మడి జిల్లాలో లక్షలాదిమంది కుటుంబాలకు ఆసరాగా అండగా నిలిచిన సంస్థ ఆర్డిటి సంస్థ అని స్పష్టం చేశారు. ప్రభుత్వాలతో సమాంతరంగా ఆర్డిటి సంస్థ ప్రజలకు సేవలు అందించడం జరిగిందన్నారు. అలాంటి సంస్థ కు కేంద్ర ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేయడం మంచి పద్ధతి కాదన్నారు. రాష్ట్రంలో ఉన్న తెలుగు దేశ ప్రభుత్వం త్రిబుల్ ఇంజన్ సర్కార్ కేంద్ర ప్రభుత్వం లో భాగస్వామిగా ఉందని అలాంటప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బిజెపి నేతలు కలిసి ఆర్డిటి సంస్థ కు ఆంక్షలు విధించిన సమయంలో ఆ ఆంక్షలను తొలగించడానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. తాను 210 కిలోమీటర్లు పాదయాత్ర చేస్తానని పోలీసులు తనను అరెస్టు చేసిన ఆర్డిటి సంస్థ కోసం తన పోరాటం ఆగదని హెచ్చరించారు.

9న గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో యోగా ర్యాలీ నిర్వహణ

యోగా గురించి అవగాహన పెంచేందుకు సోమవారం ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు యోగా ర్యాలీల నిర్వహణ

అనంతపురం, జూన్ 08 నవభూమి :జూన్ 21న జరిగే యోగాంధ్ర కార్యక్రమం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈనెల 9వతేదీన గ్రామ మరియు వార్డు సచివాలయాల పరిధిలో యోగా గురించి అవగాహన పెంచేందుకు యోగా ర్యాలీలను నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం అన్ని గ్రామ సచివాలయాలు, వార్డు సచివాలయాలలో ర్యాలీలు నిర్వహించాలని ఆదేశించారన్నారు.అందులో భాగంగా సోమవారం ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు యోగాపై ర్యాలీలను నిర్వహించడం జరుగుతుందన్నారు.జిల్లాలోని ప్రతి గ్రామస్థాయిలో, వార్డు స్థాయిలో, హాబిటేషన్ల స్థాయిలో, అన్ని నివాస ప్రాంతాలలో ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ప్రతి సచివాలయ స్థాయిలో సచివాలయ ఉద్యోగులు ఆ సచివాలయం పరిధిలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు యోగా గురించి అవగాహన కల్పించేందుకు ఈ ర్యాలీలను నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ యోగాని ప్రాక్టీస్ చేయాలని వారికి తెలియజేయడం జరుగుతుందన్నారు.యోగా ర్యాలీలను విజయవంతంగా నిర్వహించాలన్నారు.ఈ యోగా ర్యాలీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఒకచోట, జాయింట్ కలెక్టర్ గ్రామీణ ప్రాంతంలో ఒకచోట పాల్గొనడం జరుగుతుందని పేర్కొన్నారు.గ్రామ వార్డు స్థాయి నుండి పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, మేయర్, మునిసిపల్ చైర్‌పర్సన్‌ల వరకు అందరు ప్రజాప్రతినిధులు పాల్గొని యోగా ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

10 వరకు ఈ సేవలు అందుబాటులో ఉండవు :ఎంపిడిఓ

మాడుగుల జూన్ 8 నవభూమి :మాడుగుల : ఈ నెల 7 వ తేది నుంచి 10 వ తేదీ రాత్రి వరకు సేవా పోర్టల్ ద్వారా అందించే 10 రకాల సేవలు సాంకేతిక కారణాలతో నిలుపుదల చేస్తున్నట్లు ఎంపిడిఓ కె.అప్పారావు శనివారం తెలిపారు.నిలుపుదల చేసిన సేవల్లో ఆదాయ దృవ పత్రం , ఇంటి గ్రేటెడ్ సర్టిఫికెట్ , భూమి మ్యూటేషన్లు , రేషన్ కార్డులు , ఇల్ల స్థలాలు , సీనియర్ సిటిజన్ కార్డులు , మ్యారేజ్ సర్టిఫికేట్ , రెవెన్యూ వాటర్ ట్యాక్స్ పట్టణ పరిపాలన సేవలు , మత్యశాఖ సేవలు తదితర సేవలు ఈ నాలుగు రోజులు పనిచేయవని ఆయన తెలిపారు.

దళిత సేన ద్వారా అనేక సేవా కార్యక్రమాలు

దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు ప్రవీణ్ ప్రకాష్

దెందులూరు జూన్ 8 నవభూమి :దళిత సేన ద్వారా విద్యా వైద్యం మౌలికలు కల్పన చలివేంద్రాలు ఏర్పాటు చేసి విస్తృత స్థాయిలో సేవా కార్యక్రమాలు చేస్తున్నానని దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జివరపు రవి ప్రకాష్ అన్నారు. ఆదివారం దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు రవి ప్రకాష్ఆ ధ్వర్యంలో దళిత టైగర్ మా స్వర్గీయ జిజ్జువరపు జయరాజు జ్ఞాపకార్థం అనేక వందల మంది ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకుగాను నిర్విరామంగా కొనసాగుతున్న ఏలూరు నగరం గజ్జల వారి చెరువు వద్ద గల "దళితసేనచలివేంద్రం" ఆయన పరిశీలించారు గత ఎండాకాలం ప్రారంభమై నప్పటి నుంచి కూలింగ్ మినరల్ వాటర్ త్రాగినీరు అందిస్తూ దళితసేన సంస్థ దూసుకుపోతుంది.

ఘనంగా బక్రీద్ వేడుకలు

మాడుగుల జూన్ 9 నవభూమి :మాడుగుల : మండల కేంద్రం మాడుగుల లో బక్రీద్ పండుగ పురస్కరించుకొని ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో జామియా మసీదు లో బక్రీద్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మసీదు కమిటీ చైర్మన్ షేక్ మస్తాన్ ఆధ్వర్యం లో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ముస్లిం స్మశాన వాటికలో మరణించిన ముస్లిం పెద్దలకు ఆత్మ శాంతి చేకూరాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం ఒకరికి ఒకరు మిఠాయిలు పంచుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమం కమిటీ ప్రతినిధులు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ అందజేత

జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి

బాపట్ల-నవభూమి : జిల్లాలో 10వ తరగతి , ఇంటర్మీడియట్ లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ ప్రధాన ఉత్సవం ఈ నెల 9వ తేదీ జరుగుతుందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి నేడు ఒక ప్రకటనలో తెలియ జేశారు. షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ కార్యక్రమం ఈనెల 9వ తేదీ సోమవారం మధ్యాహ్నం 1:30 గంటలకు సాయిరాం గార్డెన్ కన్వెన్షన్ హాల్లో జరుగుతుందని ఈ కార్యక్రమానికి జిల్లాలోని ప్రజా ప్రతినిధులు హాజరు అవుతారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో 10వతరగతి , ఇంటర్మీడియట్ లో అత్యధిక మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాలు, కళాశాల విద్యార్థిని విద్యార్థుల కు నగదు పారితోషికం , అవార్డులు ప్రధానోత్సవం చేయడం జరుగు తుందని ఆయన తెలియజేశారు.

మాన్యువల్ కౌన్సెలింగ్ నిర్వహించాలి

బొబ్బిలి-నవభూమి : హామీ మేరకు ఉపాధ్యాయుల బదిలీలు మాన్యువల్ పద్ధతిలో కౌన్సెలింగ్ నిర్వహించాలని ఉపాధ్యాయు సంఘాల నాయకులు కోరారు. వెబ్‌ఆప్షన్లకు బాయ్‌కాట్ చేయాలని తెలిపారు. ఈమేరకు శనివారం బొబ్బిలి ఎమ్మార్సీ కార్యాలయం వద్ద యూటీఎఫ్ రాష్ట్ర నాయకురాలు విజయగౌరి,ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.ఈసందర్భంగా వారు మాట్లా డుతూ ప్రధానంగా వెబ్ కౌన్సెలింగ్‌లో ఇప్పటికే పలు పొరపాట్లు జరుగుతుండడంతో టీచర్లు నష్టపోయారని ఆందోళన వ్యక్తంచేశారు. పదిరోజుల కిందట ప్రభుత్వం ఎస్జీటీలకు మాన్యువల్ కౌన్సెలింగ్ నిర్వహిస్తామని హామీఇచ్చి, వెబ్ ఆప్షన్లు పెట్టుకోవా లని పేర్కొనడం మాట తప్పడమేనని ఆరోపించారు. వెబ్ ఆప్షన్ విధానాన్ని వెనక్కు తీసుకోకపోతే జిల్లావిద్యాశాఖాధికారి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం ఎంఈవోకు వినతిపత్రం అందజే శారు. కార్యక్రమంలో నాయకులు, విజయగౌరి, శ్రీనివాస్, రామారావు, సుధాకర్, మహేష్ పాల్గొన్నారు.ఎస్‌జీటీలకు మ్యాన్వుల్ కౌన్సెలింగ్ నిర్వహిస్తేనే ఉపాధ్యాయులకు న్యాయం జరుగుతుందని యుటీఎఫ్ జిల్లా సహాధ్యక్షుడు కె.ప్రసన్నకు మార్ తెలిపారు. శనివారం రామభద్రపురం మండల విద్యా శాఖ కార్యాలయం వద్ద వెబ్‌కౌన్సెలింగ్‌కు వ్యతిరేకంగా ఉపా ధ్యాయ సంఘ నాయకులు బొప్పే రవికుమార్, ముసలయ్య, వెంకటరావు, కర్రి శ్రీనివాసరావు నిరసన తెలిపారు. ఈ సం దర్భంగా మాట్లాడుతూ వెబ్‌కౌన్సెలింగ్‌ను అన్నిఉపాధ్యాయ సంఘాలు బహిష్కరిస్తున్నాయని తెలిపారు.

నేడు కార్యాచరణ ప్రణాళిక కార్యాలయం ప్రారంభం

మాడుగుల జూన్ 8 నవభూమి :మాడుగుల : మండల కేంద్రం మాడుగులలో స్థానిక సచివాలయం 2 మెడపై నేడు మాడుగుల నియోజక వర్గ విజన్ యాక్షన్ ప్లాన్ కార్యాలయాన్ని ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ముఖ్య అతిథిగా హాజరై నియోజక వర్గ విజన్ యాక్షన్ ప్లాన్ కార్యాలయాన్ని ప్రారంభిస్తారని ఎంపిడిఓ కె.అప్పారావు శనివారం చెప్పారు. ఈ కార్యాలయం ద్వారా భవిష్యత్ లో మాడుగుల నియోజక వర్గం లో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలు ఎప్పటికప్పుడు ఎమ్మెల్యే ఆధ్వర్యం లో కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు స్థానిక నాయకులు తదితరులు హాజరవ్వాలని ఆయన తెలిపారు.

రామోజీరావు జీవితం ఒక స్ఫూర్తిదాయకం

పత్రికా రంగానికి ఆయన మరణం తీరని లోటు..ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం జూన్ 08 నవభూమి :ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు జీవితం ఒక స్ఫూర్తిదాయకమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. రామోజీరావు మొదటి వర్ధంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికా రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చిన వ్యక్తి రామోజీరావు అన్నారు. ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చిన ఆయన అంచలంచెలుగా ఎదిగి ఒక సామ్రాజ్యాన్ని సృష్టించారన్నారు. వేలాదిమందికి ఉపాధి కల్పించడమే కాకుండా సమాజంలో అత్యంత బాధ్యతాయుతమైన పత్రికా రంగాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లారని అన్నారు. బ్లాక్ అండ్ వైట్ పేపర్ కాలం నుంచి ప్రతి పేజీ కలర్ వచ్చేలా చేశారన్నారు. వివిధ భాషల్లో కూడా ఛానళ్లను తీసుకొచ్చారన్నారు. అన్నదాత వంటి సంచికల ద్వారా రైతాంగానికి ఒక దిక్సూచిగా మార్చారన్నారు. దేశంలోనే అత్యద్భుతమైన రామోజీ ఫిలిం సిటీని స్థాపించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ఒక ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారన్నారు. సమాజంలో చెడుపై పోరాడుతూ జీవితమంతా విలువలతో బ్రతికారన్నారు. ఆయన ఎప్పటికీ పత్రికా, వ్యాపార రంగానికి స్ఫూర్తిదాయకంగా ఉంటారని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు.

అభివృద్ధి పనులు పూర్తిచేసి ప్రజలకు అంకితం చేసాం

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.

నెల్లూరు రూరల్‌లో చంద్రన్న పల్లెపండుగ.

.వాడవాడలా అభివృద్ధి పనులు

నెల్లూరు,జూన్ 8,(నవభూమి)::నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని కలివెలపాలెం గ్రామాలలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులుగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి,టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొని.. స్థానిక నాయకులతో కలిసి అభివృద్ధి పనులు ప్రారంభించారు.నెల్లూరు రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, కలివెలపాలెం గ్రామం టిడిపి ఇంచార్జ్ వెండిచర్ల వెంకటేశ్వర్ల యాదవ్ ఆధ్వర్యంలో కలివెలపాలెం గ్రామాలలో భారీ కటౌట్ ఏర్పాటు చేసి.. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిలకు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కూటమి అధికారంలోకి వచ్చాక చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తరువాత రాష్ట్రంలో అభివృద్ధి పనులకు ఊపందుకున్నాయన్నారు.గత ప్రభుత్వ విధానాలతో ప్రజలు నానా అవస్థలు పడ్డారని, నెల్లూరు రూరల్ లో ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు పూర్తిచేసి, ప్రజలకు అంకితం చేసామన్నారు.అన్నిరకాలుగా ఆంధ్రప్రదేశ్ ను ముందుకు నడిపిస్తూ.. రాష్ట్ర ప్రజల కోసం కష్టం చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రజలందరి ఆశీస్సులు ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వేడిచెర్ల శ్రీనివాసులు యాదవ్, అత్తలూరు ఈశ్వరయ్య,వెడి చర్ల హజ్రత్ యాదవ్, పువాకుల శ్యామయ్య,రావుల మధుబాబు,డేగ శ్రీనివాసులు, గుర్రం భాస్కర్,పువాకుల కృష్ణయ్య,రావుల కేశవులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నేడు కలెక్టర్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి

బాపట్ల-నవభూమి: బాపట్ల, ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం కలెక్టరేట్ లో జరుగుతుందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి నేడు ఒక ప్రకటనలో తెలియ జేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో , రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయాల్లో , తహసీల్దార్ కార్యాలయాల్లో అర్జీలను ఇవ్వవచ్చు నని ఆయన తెలియ జేశారు. అర్జీదారులు మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసు కోవచ్చని ఆయన తెలియజేశారు. అలాగే వారి అర్జీల నమోదు, నమోదు చేసిన అర్జీల యొక్క స్థితికి సంబంధించి సమాచారం తెలుసు కోవడానికి1100 నేరుగా కాల్ చేయవచ్చునని ఆయన తెలియజేశారు.

అమరావతి మహిళలపై వ్యాఖ్యల మీద

పత్రిక కార్యాలయం వద్ద ఆందోళన

◆ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశాలతో నిరసన చేపట్టిన తెలుగు మహిళలు ◆ ఆఫీస్ ఎదుట పేపర్లు దహనం చేసిన తెలుగు మహిళలు

అనంత పురం జూన్ 08 నవభూమి :అమరావతి వేశ్యల రాజధాని అంటూ సాక్షి ఛానల్ డిబేట్లో చేసిన వ్యాఖ్యల మీద అనంతపురంలో తెలుగు మహిళలు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సాక్షి యాజమాని అయిన భారతి రెడ్డితోపాటు ఇలాంటి వ్యాఖ్యలు చేసిన జర్నలిస్టులు కొమ్మినేని శ్రీనివాసరావు, జర్నలిస్ట్ కృష్ణంరాజులు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి సూచనల మేరకు అర్బన్ నియోజకవర్గానికి చెందిన తెలుగు మహిళలు ఇవాళ సాక్షి కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. సాక్షి ప్రతులను దహనం చేసి తమ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కార్యాలయానికి ఉన్న సాక్షి అక్షరాలను తొలగించేందుకు ప్రయత్నించారు. ఇంతలో పోలీసులు కలుగజేసుకొని వారిని అడ్డుకున్నారు. తెలుగు మహిళల్ని అక్కడి నుంచి అరెస్టు చేసి నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వప్న, రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్వినిలు మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని కోసం భూములు ఇచ్చిన తల్లుల గురించి ఇంత నీచంగా మాట్లాడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సాక్షి ఛానల్ యజమాని భారతి రెడ్డి కూడా ఒక మహిళేనని ఆమెకు కూడా ఇద్దరు బిడ్డలు ఉన్నారని.. మహిళల పట్ల ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్న వారిని ఎలా ప్రోత్సహిస్తారని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి తన అక్రమ సంపాదనతో సాక్షిని స్థాపించి ఇలా మహిళలపై నీచ వ్యాఖ్యలు చేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి మీద కక్షతోనే సాక్షి మొదటి నుంచి వార్తలు రాస్తోందని ఇప్పుడు మరింత బరితెగించి మహిళలను కించపరిచేలా జర్నలిస్టులతో వ్యాఖ్యలు చేయించారన్నారు. యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావు, జర్నలిస్టు కృష్ణంరాజుపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు వారు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తమ పోరాటం చాలా ఉధృతంగా ఉంటుందని హెచ్చరించారు. అనంతరం నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్ నందు వైయస్ భారతి, కొమ్మినేని శ్రీనివాస్, జర్నలిస్ట్ కృష్ణంరాజులపై ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు సుమలత, మహేశ్వరి, చరిత, మాధవి, అయేషా, వెంకటలక్ష్మి, వరాలమ్మ, ఫరీద, సరోజమ్మ, సద్దల శకుంతల, పావురాల రమాదేవి, తెలుగుమహిళలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను

ప్రభుత్వం పరిష్కరిస్తుందని ఆశిస్తున్నాం

◆ భవనిర్మాణ కార్మికుల సంఘం ఏలూరు టౌన్ అధ్యక్షులు కాకర్ల శ్రీను

దెందులూరు జూన్ 7 నవభూమి :బిల్డింగ్ నిర్మాణ కార్మికులకు మంచి జరుగుద్దని నేను కూడా వ్యక్తిగతంగా నమ్ముతున్నానని భవన నిర్మాణ కార్మికుల సంఘం ఏలూరు టౌన్ అధ్యక్షులు కాకర్ల శ్రీను అన్నారు. ఎందుకంటే కిందటి ఆదివారం శ్రీ గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ నిర్మాణ సంఘం చైర్మన్ వలవల బాబ్జి ని రాష్ట్ర కమిటీ సభ్యులు పిలుపుమేరకు కలిసి అభినందించడం జరిగినది. ఆ కార్యక్రమం లో భాగంగా గురువారం జిల్లా కమిటీ ఆదేశాల మేరకు నిడదవోలు పట్టణంలో జిల్లా బిల్డింగ్ నిర్మాణ కార్మికుల సంఘం మీటింగ్ జరిగినది. ఈరోజు ఏలూరు జిల్లా ఏలూరు పట్టణంలో ఏపీ ప్రగతిశీల బిల్డింగ్ ఇతర నిర్మాణ సంఘం అనుబంధ ఐ ఎఫ్ టీ యూ కార్యాలయంలో బిల్డింగ్ నిర్మాణ కార్మికులతో మీటింగ్ జరిగినది లేబర్ ఆఫీసు బిల్డింగ్ నిర్మాణ కార్మికులకు అందవలసిన సహాయం ఆగిపోవడంతో బిల్డింగ్ నిర్మాణం ఐ ఎఫ్ టీ యూ రాష్ట్ర పిలుపులో భాగంగా ఈనెల 13వ తేదీ ఉదయం 10 గంటలకు లేబర్ ఆఫీస్ అధికారులను కలుస్తున్నాం ఈ కార్యక్రమంలో అందరూ హాజరు అవ్వాలని పేరుపేరునా విజ్ఞప్తి చేస్తున్నను ఈ మీటింగ్ లో హాజరైనారు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు చెబుతున్నాను మరియు రాష్ట్ర కమిటీ నాయకులకు జిల్లా నాయకులకు నాతోటి కార్మిక సంఘాల నాయకులు కూడా పేరుపేరునా ఈ సందర్భంగా హృదయపూర్వకమైన నమస్కారాలు చెప్తున్నాను. నా కార్మిక గురువు రెడ్డి అప్పల నాయుడు కి కూడా హృదయపూర్వక నమస్కారాలు చెబుతున్నాను. ఈ కార్యక్రమంలో ఏలూరు టౌన్ ప్రెసిడెంట్ కాకర్ల శ్రీను సెక్రెటరీ నెహ్రూ బాబు. పెదపాడు వెంకన్న , కొవ్వలి నెక్కల అప్పలనాయుడు ,రమణ , దెందులూరు నాగరాజు, ఐ ఎఫ్ టీ యూ అనుబంధ సంఘం గడసాల రాంబాబు . ఏలూరు పట్టణ నాయకులు కార్మికులు హాజరయ్యరు.

పరిటాల రాజ్యాంగం నడుస్తోంది

◆ మైనర్ బాలికపై ఏడాదిగా 14 మంది అతి కిరాతకంగా లైంగిక దాడి చేస్తుంటే ఎందుకు బయటకు రాలేదు..

◆ ఈ ఘటనపై జిల్లాలో ఇద్దరు దళిత ఎంఎల్ఎలు, ఇతర నాయకులు ఎందుకు స్పందించలేదు:తోపుదుర్తి

అనంత పురం బ్యూరో జూన్ 07 నవభూమి :రామగిరి మండలం ఓ గ్రామంలో మైనర్ బాలికపై జరిగిన ఘటన చూస్తుంటే ఇది అంబేద్కర్ రాసిన రాజ్యం అమలవుతున్న రాష్ట్రమా...రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతున్న దుర్మార్గపు ప్రపంచమా? అనేది తెలీడం లేదని రాప్తాడు మాజీ ఎంఎల్ఎ, వైసిపి సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం జిల్లా వై.ఎస్.ఆర్.సిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రామగిరి మండలం ముందునుంచి పరిటాల కబందహస్తాల్లో ఉంది. 40 ఏళ్లుగా ప్రజాస్వామ్యం చూడని గ్రామం అది. అక్కడ పరిటాల వారు చెప్పిందే వేదం. చేసిందే శాసనం. అదే చట్టం. అక్కడ అమలయ్యేది కేవలం పరిటాల రాజ్యాంగం. ఏకపక్షంగా పరిటాల కుటుంబానికి మద్దతు తెలిపే గ్రామం. ఆ గ్రామంలో సూడోనక్సలైట్లు ఉన్నారు, కిరాయి హత్యలు చేసేవారు ఉన్నారు, రౌడీషీటర్లు ఉన్నారు. వీరంతా పరిటాల సైన్యం. దళిత మైనర్ బాలికపై అఘాయిత్యం జరిగిన ఊరిలో పరిటాల కుటుంబానికి పూర్తి ఆధిపత్యం ఉందన్నారు. ఒక దుర్మార్గుడు ఆ బాలికను బెదిరించి లొంగదీసుకుని వీడియో తీసి...ఆ వీడియోను బయటకు పెడతానంటూ బెదిరించి బలత్కారం చేశాడు. అంతటి ఆగకుండా ఆ వీడియో చూపించి బ్లాక్‌మెయిల్ చేసి 14 మంది మైనర్ బాలికపై ఘోరంగా అత్యాచారం చేశారు. చివరకు వీడియో తీసిన వాడి తండ్రి కూడా ఆబాలికపై కన్నేసి బలత్కరించాడు. ఏడాదికాలంగా ఆ అమ్మాయిని చిత్రవదలకు గురి చేశారు. చివరకు న్యాయం కోసం పెద్దమనుషుల వద్దకు పంచాయితీ కోసం వెళితే ఆ పెద్దమనుషులు కూడా గద్దల్లా ఆ బాలికను బలత్కరించారు. ఆ అమ్మాయిని ఆస్పత్రికి తీసుకెళ్లి వైద్యం చేయించి అబార్షన్ చేయిస్తామని కోరితేకూడా ఎవరూ ఆర్థికంగా సాయం చేయని పరిస్థితి. ఆ అమ్మాయి గర్భం దాల్చిన ఆర్నెళ్ల తర్వాత ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ విషయం ఊరి పొలిమేర దాటకూడదంటూ హుకుం జారీ చేసినపెద్దలు. చివరకు ఆనోట, ఈనోట పడి 'ఓ మీడియా ద్వారా బయట ప్రపంచానికి తెలిసింది. ఆ గ్రామంలో కొందరు ప్రజాస్వామ్యవాదులు ఇచ్చిన సమాచారం పోలీసుఉన్నతాధికారులకు చేరడం, స్వయంగా దళిత మహిళ అయిన ఎస్పీ చర్యలు చేపట్టారు.వాస్తవాలు వెలుగులోకి వస్తుంటే సభ్యసమాజం సిగ్గుపడేవిధంగా ఉంది. ఇదేనా రాష్ట్రంలో మహిళలకు ఉన్న రక్షణ. ఒక మహిళ ఎంఎల్ఎగా ఉన్న నియోజకవర్గం, ఒక మహిళ ఎస్పిగా ఉన్న జిల్లాలో మైనర్ బాలికపై అత్యంత దారుణంగా నెలల తరబడి అత్యాచారం జరిగితే ఇప్పటిదాకా ఎందుకు చర్యలు తీసుకోలేదు. చివరకు దళిత వర్గానికి చెందిన ఎస్పిపై వేటు వేసేందుకు సిద్ధపడుతున్నారు. ఎస్పీ జోక్యం చేసుకునేదాకా ఆ గ్రామంలో కనీసం ఎవరూ ఫిర్యాదు చేసేందుకు కూడా ముందుకు రాలేదు. ఇంటిలిజెన్స్ వర్గాలు ఏమయ్యాయి. స్థానిక ఎస్ఐ, గ్రామ కానిస్టేబుల్ ఏమి చేస్తున్నారు..చీమ చిటుక్కుమన్నా పరిటాల కుటుంబానికి సమాచారం చేరవేసే గ్రామస్తులు ఇంతటి దారుణ ఘటన చెప్పకుండా ఉంటారా? వారివద్ద ఈ పంచాయితీ జరగలేదా? దళిత ఎంఎల్ఎలు, నాయకులకు నోరు మూగబోయిందా?, మాట గొంతుదాటి బయటకు రావడంలేదా..ఆ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు దుప్పటి పంచాయితీ చేయాలని చూశాడు. అక్కడికి వెళ్లిన పోలీసులపై తిరగబడ్డాడు..ఈ గ్రామంలో దళితులను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చేస్తున్నారు. నిందితుల్లో ఇప్పటిదాకా ఎంతమందిని అరెస్ట్ చేశారు? కేవలం కొందరిని మాత్రమే అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌లో వారికి రాచమర్యాదలు చేసి రిమాండ్‌కు పంపితే సరిపోతుందా..ఇలాంటి దుర్మార్గులను నడిబజారులో దారుణంగా కొట్టి తీసుకెళ్లాలి.అప్పుడే కదా రాష్ట్రంలో మహిళలకు భరోసా కల్పించేది. చంద్రబాబూ..లాఅండ్‌ఆర్డర్ మీరే చూస్తున్నారు. కీచకుల మెడల్లో చెప్పుల హారాలు వేయించి ఊరేగించేలా చూడండి. ఒక మహిళకు అన్యాయం చేస్తే దాని పర్యావసనం ఏవిధంగా ఉంటుందో సమాజానికి తెలియజెప్పాల్సిన అవసరం ఉంది.రామగిరి ఎస్ఐ సుధాకర్‌యాదవ్‌కు ఈ ఘటన తెలీకుండా ఉంటుందా?. మరి ఇన్ని రోజులు ఎందుకు బయటపెట్టలేదు. ఈ కేసుపై నిష్పక్షపాతంగా విచారణ జరపాలి. నిందితులను రోడ్డుపై ఈడ్చుకుంటూ కొట్టుకుంటూ వెళ్లాలి.. జిల్లా ఎస్పీ నిష్పక్షపాతంగా విచారించండి. నాగరికతను కోరే ప్రతి ఒక్కరూ మీ వెంట నిలుస్తారు. కీచకులను కాపాడే క్రమంలో మిమ్మల్ని బదిలీ చేయాలని చూస్తే ఎవరూ సహించరు.

డాక్టరేట్ అందుకున్న జయ గోర్స

నెల్లూరు,జూన్ 8,(నవభూమి)::ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో కోవిడ్ సమయంలో ప్రజలకు చేసిన సేవలను గుర్తించి.. హైదరాబాదులోని సుందరయ్య కళ భవనంలో తెలుగు ప్రభుత్వ భాష సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో మాజీ మంత్రి,డాక్టర్ బాబు మోహన్ చేతుల మీదుగా డాక్టరేట్ ని జయగోర్స అందుకున్నారు.డాక్టరేట్ అందుకున్న జయ గోర్సకు శాలువాలతో ఘనంగా సత్కరించి.. శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జయ గోర్స మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రజలు రోడ్ల మీద కూడా తిరగని పరిస్థితుల్లో నిరుపేదలు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారని.. ఆ సమయంలో నిరుపేదలను గుర్తించి.. నిత్యవసర సరుకులతో పాటు ఎన్నో మాస్కులు పంపిణీ చేశానన్నారు. అంతేకాకుండా నిత్యం తన వంతు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానన్నారు.తన సేవలను గుర్తించి.. డాక్టరేట్ ని అందజేసిన... ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.రాబోయే రోజుల్లో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానన్నారు.

ముగిసిన వేసవి విజ్ఞాన తరగతులు

అనంతసాగరం-నవభూమి : అనంతసాగరం మండల కేంద్రంలోని గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులు ఆదివారం ముగిశాయి. పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం ఏప్రిల్ 24 నుండి వేసవి సెలవులు ప్రకటించిన దృష్ట్యా విద్యార్థుల్లో అభ్యసన సృజనాత్మక విలువలు పెంపొందించుటకై రాష్ట్రంలోని అన్ని గ్రంథాలయాల్లో ఏప్రిల్ 28 నుండి జూన్ 6 వరకు వేసవి విజ్ఞాన తరగతులు 40 రోజులపాటు కొనసాగి ఆదివారం బహుమతి ప్రధాన కార్యక్రమం తో ముగిసాయి. ముగింపు సమావేశానికి అనంతసాగరం ఎంఈఓ 2 కే ప్రభాకర్ రెడ్డి టీజేఎన్ఎం జడ్పీ హైస్కూల్ నూతన ప్రధానోపాధ్యాయిని శ్రీమతి విజయలక్ష్మి ముఖ్య అతిథులుగా పాల్గొని, బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయాలను బాల్యం నుండి నిరంతరంగా నియోగించుకున్నవారు జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని సూచించారు. అనంతరం గ్రంథ భాండాగారి ఎంఈఓ 2, హెచ్ఎం లను నెల్లూరు జిల్లా గ్రంథాలయ సంస్థ తరఫున సన్మానించడం జరిగింది. గ్రంథాలయాధికారి మాట్లాడుతూ ఈ వేసవిజ్ఞాన తరగతులకు విద్యార్థులను పంపిన తల్లిదండ్రులకు, సహకరించిన గ్రామ పెద్దలకు, అధికారులు అనధికారులు, మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆదివారం కొల్లేటికోటలో అమ్మవారిని దర్శించుకున్న దర్శించుకున్న భక్తులు

దెందులూరు జూన్ 8 నవభూమి :ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కొల్లేటికోటలో ఆదివారంశ్రీ పెద్దింటి అమ్మవారి దేవస్థానం కొల్లేటికోట పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకున్నారని శ్రీ పెద్దింట్లమ్మ దేవస్థానం కార్యనిర్వాహక అధికారి ఈవో కూచిపూడి శ్రీనివాస్ తెలిపారు.ప్రత్యేక దర్శనం ద్వారా వచ్చిన ఆదాయం - 10280/-అంతరాలయ దర్శనం ద్వారా వచ్చిన ఆదాయం -16300/- కేశఖండనశాల ద్వారా వచ్చిన ఆదాయం-2440/-పెద్ద తీర్థం ద్వారా వచ్చిన ఆదాయం %- 1400/-చిన్న తీర్థం ద్వారా వచ్చిన ఆదాయం - 2700/-లడ్డు ప్రసాదం ద్వారా వచ్చిన ఆదాయం- 31665/-రూమ్స్ అద్దె ద్వారా వచ్చిన ఆదాయం- 3500/- ఫొటోస్ అమ్మకం ద్వారా వచ్చినఆదాయం-4790/- విరాళం ద్వారావచ్చిన ఆదాయ-301/- ఘటద్వారా వచ్చిన ఆదాయం-0/-. వాహనం పూజ ఫోర్ వీలర్ వచ్చిన ఆదాయం -100/-ఈరోజు వచ్చిన మొత్తం ఆదాయము-రూ 73.476/-ఆలయానికి ఆదాయం వచ్చినాయని కూచిపూడి శ్రీనివాస్ తెలిపారు.

అమరావతి మీద ఈ విధంగా విషం కక్కుతారా..?

మహిళలంటే వైసిపికి మొదటి నుంచి చిన్న చూపు

అమరావతి ముమ్మాటికీ దేవతల రాజధానేలిశ్రీ

అనంతపురం జూన్ 07 నవభూమి : అమరావతి రాజధానిగా ఉండటం వైసిపి నాయకులకు మొదటి నుంచి ఇష్టం లేదని అందుకే ఏదో విధంగా విషం కక్కుతూనే ఉన్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా అమరావతి వేశ్యల రాజధాని అంటూ చేస్తున్న ప్రచారం మీద ఆయన తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం మీద, ముఖ్యమంత్రి చంద్రబాబు మీద ఏదైనా పగ ఉంటే నేరుగా మాట్లాడాలి కానీ ఇలా అమరావతి మీద విషం చిమ్మడం సరైంది కాదన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు ఆ ప్రాంత మహిళలను అవమానపరచడమేనని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. జగన్ రెడ్డి మహిళలను ఇంత ఘోరంగా మీ మీడియా సాక్షిలో అవమానించవచ్చా? అని ప్రశ్నించారు. అసలు ఇలాంటి ప్రచారాలు చేస్తున్న వారి ఇళ్లలో మహిళలు ఉన్నారా లేదా అనే అనుమానం కలుగుతోందన్నారు. అమరావతి ముమ్మాటికీ దేవతల రాజధానేనని.. భూములను త్యాగాలు చేసిన అమ్మల అమరావతి అన్నారు. సొంత చెల్లిని, తల్లిని తరిమేసిన జగన్ కు మహిళలను గౌరవించడం తెలియదన్నారు. కానీ ఈ స్థాయిలో మహిళల్ని అవమానించడం సరైంది కాదన్నారు. మహిళలని అవమానించినా లేదా వారి గౌరవానికి భంగం కలిగేలా ప్రవర్తిస్తే.. కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు, వారికి సంబంధించిన పత్రిక బహిరంగ క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ డిమాండ్ చేశార

10న టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభం

రాజమహేంద్రవరం-నవభూమి :యువత, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, విద్యార్థుల ద్వారా ప్రతిపాదించే నూతన ఆవి ష్కరణలకు ఆర్థిక, సాంకేతిక చేయూత ఇవ్వ డానికి రతన్‌టాటా ఇన్నో వేషన్ హబ్ (ఆర్టీహెచ్) కార్యాలయం ఏర్పాటు చేస్తున్నట్టు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. రాజమ హేంద్రవరం రూరల్ బొమ్మూరులో అందంగా తయారు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ కార్యాల యంలో కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్టు తెలి పారు.ఈ కేంద్రాన్ని ఈ నెల 10న సీఎం చంద్రబాబు వర్చువల్‌గా ప్రారంభిస్తారన్నారు. ఈ మేరకు రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు కాటంనేని భాస్కర్, పీఎస్ ప్రద్యుమ్న జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో శనివారం జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ ఆర్టీహెచ్‌కు లీడ్ పార్టనర్‌గా గ్రీన్‌కో ఉందన్నారు. ఈ హబ్ కోసం ఐదుగురు ప్రతినిధులు, ఇద్దరు స్వతంత్ర నిపుణులతో ప్రమోషన్ కోసం టీమ్‌ను ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, పరిశ్రమ నిర్వాహకుల సం ఘాల నుంచి ఇద్దరు ప్రముఖులను ఆహ్వాని స్తున్నట్టు చెప్పారు. దిశ, పాలనను పర్యవేక్షించే బాధ్యత, పెట్టుబడి, ఫైనాన్సింగ్ భాగస్వామ్యం,ఇంక్యుబేషన్, అండ్ యాక్సి లరేషన్, వాటాదారుల నిర్వహణ విషయంలో తగిన మార్గదర్శకం ఉండేలా హబ్ కార్య కలాపాలు ఉంటాయన్నారు.ఈ హబ్ ఏర్పాటు, నిర్వహణ విషయంలో

సహ భాగస్వామ్యం, కార్పస్ ఫండ్ రూ.30కోట్లతో వెంచర్ క్యాపిటల్ ఫండ్ ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తారని చెప్పారు.

యోగాసనాలు క్రమ పద్ధతిలో చేస్తే ఆరోగ్యం మెరుగు

జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ

అనంతపురం జూన్ 7 నవభూమి :యోగాసనాలు క్రమ పద్ధతిలో చేస్తే మన ఆరోగ్యం మెరుగుపడుతుందని జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ తెలిపారు. శనివారం ఉదయం యోగాంధ్ర మాసోత్సవాలలో భాగంగా అనంతపురం పట్టణం బళ్ళారి రోడ్డు ఎం వై ఆర్ కళ్యాణమండపంలో జిల్లా పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ యోగాసనాలు, మన సంస్కృతి సాంప్రదాయాల గురించి భవిష్యత్తు తరాలకు తెలియజేయాలన్నారు. డిఎం అండ్ హెచ్ ఓ ఈబి దేవి మాట్లాడుతూ ప్రతిరోజు యోగా చేయడం వలన సంతోషంగా ఆరోగ్యంగా ఉంటూ హాస్పిటల్ వెళ్లే పని తగ్గుతుందన్నారు. ప్రతి ఒక్కరూ యోగాంధ్ర కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ చేసుకుని ఈ నెల 21వ తేదీన జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం నకు తప్పకుండా హాజరు హాజరుకావాలని పిలుపునిచ్చారు.జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారి నాగరాజు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. దైనందిక కార్యక్రమాల్లో భాగంగా ప్రతిరోజు 45 నిమిషాలు యోగా మెడిటేషన్ కు కేటాయించి యోగాసనాలు మెడిటేషన్ చేయడం వలన మిగిలిన టైం రోజంతా సంతోషంగా ప్రశాంతతతో ఉంటారన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, డి ఎం అండ్ హెచ్ ఓ డా. ఈబీదేవి, డిపిఓ నాగరాజు, డిఐపిఆర్ఓ పి. గురుస్వామి శెట్టి, ఆయుష్ డిపార్ట్మెంట్ డాక్టర్ భాస్కర్, డాక్టర్ లాల్య నాయక్, ఈషా ఫౌండేషన్ స్వామీజీ దక్షరి, ఈషా ఫౌండేషన్ వాలంటీర్ డాక్టర్ లక్ష్మీనారాయణ, యోగా గురువులు కృష్ణవేణి, గురు రాజారావు, అనంతపురం రూరల్ ఎంపీడీవో దివాకర్, పంచాయతీరాజ్ సిబ్బంది, సచివాలయాలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎస్సీలకు కేటాయించడం పట్ల హర్షం

బిఎస్పీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గుదే రాజారావు

బాపట్ల-నవభూమి : బాపట్ల నియోజకవర్గ పరిధిలో ఉన్న మార్కెట్ యార్డ్ వైస్ చెర్మన్‌గా ఎస్సీలకు కేటాయించడంపై బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గుదే రాజారావు కూటమి ప్రభుత్వానికి ఎమ్మెల్యే నరేంద్ర వర్మకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.బాపట్ల నియోజకవర్గంలో ఎస్సీ సామజిక వర్గం ప్రజలు అధిక శాతంలో ఉన్నందున మార్కెట్ యాడ్ కమిటీ ఏర్పడిన దగ్గర నుంచి ఎస్సీ సామాజికవర్గంనికి చెందినవారు అధ్యక్షులుగా ఎన్నిక కాపడకపోవడం దురదృష్టం,ఎస్సీ సామాజిక ప్రజల పక్షాన బహుజన సమాజ్ పార్టీ మార్కెట్ యార్డ్ చెర్మన్ కేటాయించాలని గతంలో స్థానిక ఎమ్మెల్యేని తెలిపామన్నారు.ఆ పరిణామాలను దృష్టిలో ఉంచుకొని వైస్ చెర్మన్‌గా ఎస్సీ సామాజికవర్గానికి చెందిన వ్యక్తి అయినా ఏపూరి భూపతిరావుకి కేటాయించడంపై హర్షం వ్యక్తం చేశారు.బహుజన సమాజ్ పార్టీ ఏకైక సమన్యాయం పాటించే పార్టీ,బహుజన్ సమాజ్ పార్టీలో చేరి పదవులను సమన్యాయంగా పంచుకునే విధంగా బహుజన సమాజ్ పార్టీ సిద్దమని ఆయన తెలిపారు.

సూర్యలంక తీరంలో కొట్టుకుపోతున్న వ్యక్తి ప్రాణాలను కాపాడిన పోలీసులు,గజఈతగాళ్ళు

బాపట్ల - నవభూమి : సూర్యలంక సముద్రతీరంలో కొట్టుకుపోతున్న వ్యక్తిని మెరైన్ రూరల్ పోలీసులు గజఈతగాళ్ళు రక్షించి ప్రాణాలను కాపాడారు.వివరాలలోకి వెళితే భట్టిప్రోలు మండలం అద్దేపల్లి గ్రామానికి చెందిన చేబ్రోలు కిషోర్ ఆదివారం ఉదయం సూర్యలంక సముద్రతీరంలో మునుగుతుండగ ప్రమాదవశాత్తు అకస్మాత్తుగా వచ్చిన సుడిగుండం లో చిక్కుకొని సముద్రంలో మునిగిపోతుండడంతో అక్కడే విధులలో ఉన్న ఔట్ పోస్ట్ పోలీస్ సిబ్బంది,గజ ఈతగాళ్ళు వెంటనే స్పందించి తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా హుటాహుటిన సముద్రంలోకి దూకి చేబ్రోలు కిషోర్ ప్రాణాలను రక్షించి ఒడ్డుకు చేర్చి,ప్రథమ చికిత్స అందజేశారు.మెరైన్ ఎస్సై శ్రీనివాసరావు,రూరల్ హెడ్ కానిస్టేబుల్ పోతురాజు,నాగరాజు, నరసింహ,గజఈతగాళ్ళును యాత్రికులు అభినందించారు.

జలజీవన్ మిషన్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వేగేశన

బాపట్ల-నవభూమి :పిట్టలవానిపాలెం మండలంలోని చందోలు గ్రామపంచాయతీ పరిధిలోని కత్తివారిపాలెం హౌసింగ్ కాలనీలో రూ.76.41 లక్షల వ్యయంతో నిర్మించునున్న జలజీవన్ మిషన్ పనులను ఆదివారం ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో బావుడా చెర్మెన్ సలగల రాజశేఖర్ బాబు,ఎం.ఆర్.ఓ డి.వెంకటేశ్వరావు,బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు యండి.ఆష్టల్, తెలుగుదేశం, జనసేన,బిజెపి నాయకులు, కార్యకర్తలు,అధికారులు పాల్గొన్నారు.

నెల్లూరు జిల్లాను సస్యశ్యామలం చేసిన

దివంగత నేత ఆనం వెంకటరెడ్డి

- నెల్లూరు జిల్లా ప్రజల హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోయిన దివంగత నేత ఆనం వెంకట రెడ్డి
- ఆనం వెంకటరెడ్డి కాంస్య విగ్రహ పునః ఆవిష్కరణలో పాల్గొన్న మంత్రులు,ఎంపీ, ఎమ్మెల్యేలు,జిల్లా అధికారులు

నెల్లూరు,జూలై 8,(నవభూమి)::నెల్లూరు జిల్లాను సస్యశ్యామలం చేసిన ఘనత ప్రజా నాయకులు, అందరికీ ఆప్తులు దివంగత నేత ఆనం వెంకటరెడ్డికే చెందుతుందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కొనియాడారు. ఆదివారం నెల్లూరు రామలింగాపురం సర్కిల్ లో ఆనం వెంకటరెడ్డి కాంస్య విగ్రహం దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, సింహపురి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన విగ్రహ పునః ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పొంగూరు నారాయణ,నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి,కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్,కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరు నాగేశ్వరరావు,గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్,జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ,పలు కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు పాల్గొని.. దివంగత నేత ఆనం వెంకటరెడ్డి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ దివంగత నేత ఆనం వెంకటరెడ్డి విగ్రహావిష్కరణకు హాజరుకావడం సంతోషంగా ఉందన్నారు.2008లో నాటి సీఎం రాజశేఖర్ రెడ్డి ఈ విగ్రహాన్ని ఆవిష్కరించారని,ఆ కార్యక్రమంలో తాను కూడా భాగం అయ్యానన్నారు.అనంతరం ఫ్లై ఓవర్ నిర్మాణం నేపథ్యంలో తాత్కాలికంగా తొలగించారన్నారు. ప్రస్తుతం మళ్లీ నూతన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారుతామంతా ఆప్యాయంగా పిలుచుకునే వెంకుబాబు విగ్రహావిష్కరణ చేపట్టడం ఆనందంగా ఉందన్నారు.మా కుటుంబానికి,మా తండ్రి శివకోటారెడ్డితో ఆనం వెంకటరెడ్డికి ప్రత్యేక అనుబంధం ఉందన్నారు.విఆర్ కళాశాలను అభివృద్ధి చేయడంలో వెంకుబాబు ఎంతో చొరవ చూపారన్నారు.జిల్లాను సస్యశ్యామలం చేస్తూ సోమశిల ప్రాజెక్టు దగ్గరి నుంచి ఉదయగిరిలో గండిపాలెం ప్రాజెక్టు, రాళ్లపాడు వంటి ప్రాజెక్టులను తీసుకువచ్చారన్నారు. నెల్లూరు నియోజకవర్గం నుంచి 1972లో ఎమ్మెల్యేగా ఎన్నికై అనేక ఉన్నత పదవులు అధిరోహించారని గుర్తు చేశారు.జిల్లా సహకార బ్యాంక్ సభ్యులుగా,నెల్లూరు మున్సిపల్ ఛైర్మన్‌గా విశేష సేవలు అందించారన్నారు. పీవీ నరసింహారావు, జలగం వెంగళరావు వంటి ముఖ్యమంత్రుల కేబినెట్‌లో కీలక పాత్ర పోషించారని,1973లో హోం మంత్రిగా,1974 నుంచి 1978 వరకు నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేశారన్నారు. 1975లో నాటి %జవీ% జలగం వెంగళరావు గారితో సోమశిల ప్రాజెక్టుకు శంకుస్థాపన, ఉదయగిరి నియోజకవర్గ ప్రజలకోసం గండిపాలెం ప్రాజెక్టు వంటివి తీసుకువచ్చారని చెప్పారు. 1972లో జై ఆంధ్ర ఉద్యమంలో ఉద్యమకారులు.. వెంకటరెడ్డిగారిపై దాడి చేసి జై

ఆంధ్ర అనాలని డిమాండ్ చేస్తే.. ఆయన సమైక్యాంధ్ర అని నినాదాలు చేశారని, రాష్ట్రం విడిపోకూడదని అప్పట్లోనే ఆయన భావించారన్నారు. 1983లో అన్న ఎన్‌టీ రామారావు గారు తెలుగుదేశం పార్టీని స్థాపిస్తే.. వెంకటరెడ్డిగారిని ఆత్మకూరు, రామనారాయణరెడ్డిని నెల్లూరు అభ్యర్థులుగా పోటీ చేయించి గెలిపించారని వివరించారు.ఆనం వెంకటరెడ్డి వారసులుగా... దివంగత నేత ఆనం వివేకానందరెడ్డి,ఆనం రామనారాయణరెడ్డి సేవలు అందించారు.ప్రస్తుతం రాష్ట్ర దేవాదాయ శాఖమంత్రిగా ఆనం రామనారాయణరెడ్డి సమర్థవంతంగా పనిచేస్తున్నారు.ఆనం వెంకటరెడ్డి ఆశయాలకు అనుగుణంగా జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీల సహకారంతో ఎంపీగా తాను కృషి చేస్తానని స్పష్టం చేశారు.అనంతరం ఆనం వెంకటరెడ్డి జీవిత చరిత్రకు సంబంధించి పుస్తకాన్ని ఆవిష్కరించిన,తొలిప్రతిని ఎంపీకి అందించారు. ఆత్మకూరు నియోజకవర్గ పోలీసు విభాగానికి ఆత్మకూరు కు చెందిన పలువురు దాతలు సమకూర్చిన ఆరు వాహనాలను ఎస్పీ కృష్ణ కాంత్ గారికి అందించారు. కార్యక్రమంలో నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఏపీఎస్ ఆర్టీసీ రీజనల్ చైర్మన్ సన్నపు రెడ్డి సురేష్ రెడ్డి, ఎన్డీసీసీబీ చైర్మన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి ,టిడ్కో చైర్మన్ అజయ్ కుమార్ , సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభి రామిరెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ నేతలు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, కేతంరెడ్డి వినోద్ రెడ్డి, బీజేపీ నేత దువ్వూరు రాధాకృష్ణా రెడ్డి, కర్నాటి ఆంజనేయరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి, కమ్యూనిస్టు పార్టీ నేత మాదాల వెంకటేశ్వర్లు, మాజి ఎమ్మెల్సీ మాదాసు గంగాధర్ ,ఆనం సోదరులు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

ఆర్డీటీ కోసం మాతో కలిసిరండి..

- టీడీపీ ప్రజాప్రతినిధులకు అనంత సూచన
- మాపై విమర్శలు మాని.. ఆర్డీటీ కష్టాలు తీర్చండి
- రాజకీయాలకు అతీతంగా ఆర్డీటీ పరిరక్షణ పాదయాత్ర

అనంతపురం జూన్ 8 : నవభూమి బ్యూరో :అమ్మ పెట్టదు.. అడుక్కు తిననివ్వదు అన్నట్లు తెలుగుదేశం పార్టీ ప్రజాప్రతినిధుల తీరు ఉందని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థ కోసం విమర్శలు చేయడం మాని రాజకీయాలకు అతీతంగా కలిసిరావాలని కోరారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో మాజీ ఎంపీ తలారి రంగయ్య చేపట్టిన 'ఆర్డీటీ పరిరక్షణ పాదయాత్ర' ఆదివారం శెట్టూరు మండలంలో కొనసాగింది. బచ్చేహళ్లి నుంచి ప్రారంభమై లక్ష్మంపల్లి వద్ద ముగిసింది. పెద్ద ఎత్తున రైతులు ట్రాక్టర్లతో తరలివచ్చి పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్డీటీ ఇక్కడి పేదల జీవితాలతో ముడిపడి ఉన్న సంస్థ అని తెలిపారు. తలారి రంగయ్య చేస్తున్న పాదయాత్ర రాజకీయ లబ్ధి కోసం కాదని స్పష్టం చేశారు. ఈ పాదయాత్రకు అన్ని రాజకీయ పక్షాలు కలిసిరావాలని కోరారు. ఆర్డీటీ సంస్థ ఇబ్బందుల్లో ఉంటే అధికార పార్టీ ప్రజాప్రతినిధులు మాటలకే పరిమితం అవుతున్నారని దుయ్యబట్టారు. వైసీపీ హయాం నుంచే ఆర్డీటీకి ఇబ్బందులు ప్రారంభం అయ్యారని తమపై విమర్శలు చేయడంపై అనంత వెంకటరామిరెడ్డి ధీటుగా బదులిచ్చారు. వైసీపీ హయాంలో ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏ రిజిస్ట్రేషన్ రెన్యూవల్ విషయంలో ఎన్నడూ ఇబ్బంది కలగలేదని గుర్తు చేశారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే సమస్య జటిలమైందన్నారు. ఆర్డీటీ సంస్థ తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటకలో అనేక గ్రామాల్లో సేవలు అందిస్తోందని చెప్పారు. 55 ఏళ్లుగా వెనుకబడిన అనంతపురం జిల్లాలో ఆర్డీటీ సేవలు మరువలేనివన్నారు. నిస్వార్థంగా సేవలు అందిస్తున్న ఆర్డీటీకి విదేశీ సంస్థల నుంచి విరాళాలే కీలకమని తెలిపారు. ఎఫ్‌సీఆర్‌ఏ రెన్యూవల్‌కు ఆటంకాలు కలగడం వల్ల ఎంతో మంది పేదలకు నష్టం కలుగుతోందన్నారు. ఇప్పటికే ఆర్డీటీ సెట్ నిలిచిపోవడంతో పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యను చేరువ చేసే కార్యక్రమం నలిచిపోయిందని తెలిపారు. ఇతర సేవలపై కూడా ప్రభావం పడుతోందని.. రెండు నెలలుగా ఆర్డీటీ కోసం ఆందోళనలు జరుగుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు మాటలకే పరిమితం అవుతున్నారని విమర్శించారు. ఆర్డీటీ సంస్థ తన సేవలను మొదటగా కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ప్రారంభించిందని, అందుకే మాజీ ఎంపీ రంగయ్య జూన్ 4వ తేదీన ఈ నియోకజవర్గంలో ఆర్డీటీ పరిరక్షణ పాదయాత్ర ప్రారంభించారని స్పష్టం చేశారు. మొదట్లో అధికార పార్టీ నేతలు ఆటంకాలు కలిగించినా ప్రజల మద్దతుతో ఈరోజు నిరాటంకంగా పాదయాత్ర కొనసాగుతోందని చెప్పారు. ఓడిపోయిన పార్టీ ఇప్పుడు రాజకీయ లబ్ధి కోసం ఆర్డీటీని వాడుకుంటోందని అధికార పార్టీ నేతలు తమపై విమర్శలు చేయడం తగదన్నారు. తాము అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజాపక్షంగా ఉంటామని స్పష్టం చేశారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వాలు ఉన్నా ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏ రెన్యూవల్ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని మండిపడ్డారు. టీడీపీ ప్రజాప్రతినిధులు, బీజేపీకి చెందిన మంత్రి ఉమ్మడి జిల్లాలో ఉన్నారని.. ఆర్డీటీ సమస్యను చంద్రబాబు, లోకేష్ దృష్టికి తీసుకెళ్లామని చెప్పడానికే వాళ్లు పరిమితం అవుతున్నారన్నారు. ఆర్డీటీకి రెన్యూవల్ సమస్య ప్రారంభం అయ్యాక రెండు సార్లు కేంద్ర హోం మంత్రిని చంద్రబాబు కలిశారని, ప్రధానిని కూడా ఒకసారి కలిశారన్నారు. నారా లోకేష్ కుటుంబ సమేతంగా ప్రధానిని కలిశారని గుర్తు చేశారు. ఇటీవల అమరావతి పనుల పునఃప్రారంభం సమయంలో కూడా రాష్ట్రానికి ప్రధాని వచ్చారని తెలిపారు. ఈ సమయాల్లో అసలు ఆర్డీటీ సమస్యను ఎందుకు చెప్పలేకపోయారని ప్రశ్నించారు. తమపై రాజకీయ విమర్శలు మాని కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు. ఇదే తరుణంలో రాజకీయాలకు అతీతంగా పాదయాత్రలో అందరూ పాల్గొనవచ్చని సూచించారు. జిల్లా ప్రజలకు పోరాటం కొత్త కాదని, ఆర్డీటీ సమస్య పరిష్కారం అయ్యే వరకు వెనుకాడేది లేదని స్పష్టం చేశారు.

జూన్‌లో వింత వాతావరణం

కాకినాడ-నవభూమి :మొన్న మే నెలలో.. ఎక్కడ చూసినా హాయ్ హాయ్..పెద్దగా కానరాని సూరీడు..రోజంతా చల్లదనమే..మబ్బుల చాటున దాగిన సూరీడుతో మండుటెండలు మాయం.. అనేక చోట్ల వర్షాలు.. నిజంగానే ఇది మే నెలేనా అన్నట్టు కానరాని భారీ ఉష్ణోగ్రతలు..ఊసే లేని వడగాడ్పులు.. ఉక్కబోత...హమ్మయ్య ఈ వేసవి ఇక ముగిసిపోయింది.. అని జనం ఊపిరిపీల్చుకు న్నారు... ఈలోపు రుతు పవనాల ఆగమనం... ఇక హాయి హాయి అనుకున్నారంతా.. కానీ!జూన్‌లో చల్లదనమే అనుకున్నారంతా.. కానీ సూరీడు సుర్రుమంటున్నాడు.. ఉదయం నిద్రలేవగానే బయట ఉక్కబోత.. తీవ్రవేడి.. కానరాని వానలు.. ఎండలు జనానికి చుక్కలు చూపిస్తున్నాయి. రుతు పవనాలు వచ్చేశాయనుకుంటే వాన జాడ లేక జనం విలవిల్లాడిపోతున్నారు.. వాతావరణం మారింది.. ఏటా మే నెలో ఎం డలు మండిపోతాయి..ఇళ్ల నుంచి బయటకే రాలేం.. జూన్ వచ్చే సరికి వర్షాలు ప్రారంభమై వాతావరణం కొంత చల్లబడుతుంది.ఏళ్ల తరబడి కనిపించే వాతావరణ పరిస్థితులు ఇవే.. అటు వాతావరణ శాఖ కూడా ఏటా మే నెలలో ఎండలు మండిపోతాయని..జూన్‌లో నైరుతి రుతుపవనాలతో పరిస్థితి కాస్త చల్లబడుతుందని చెబుతుంటారు.అదేం విచిత్రమో కానీ.. ఈ సారి వాతావరణం ఉమ్మడి జిల్లాలో జనాలకు చుక్కలు చూపిస్తోంది. మే లో చల్లచల్లని ఆహ్లా దం పంచి..ఇప్పుడు జూన్‌లో వేడి దంచేస్తుంది. వాతావరణశాఖ నిపుణులు సైతం గందరగోళా నికి గురైన ప్రస్తుత పరిస్థితులపై రకరకాల విశ్లేషణలు వ్యక్తమవుతున్నాయి.చల్లదనమే! ఈ ఏడాది రొటీన్‌కు భిన్నంగా కాస్త చల్లదన'మే' అనిపించాయి.

అడవిలో అటెన్షన్

ఏలూరు-నవభూమి:కేంద్ర ప్రభుత్వం మావోయిస్టుల ఏరివేతకు జల్లెడ పట్టింది. ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టుల జాడ గుర్తించి జల్లెడ పడుతున్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సమీపంలోని ఛత్తీస్‌గడ్ అటవీ ప్రాంతంలోని మావోయిస్టులు ఎక్కువగా ఉన్నారు. వీరు మన రాష్ట్రంలోని పలు జిల్లాల్లోని అటవీ ప్రాంతాలను, గిరిజన గ్రామాలను షెల్టర్‌జోన్లుగా వినియోగిం చుకుంటున్నారు. అందులో భాగంగా ఏలూరు జిల్లాను గతంలో షెల్టర్‌జోన్‌గా వినియోగించు కున్నారు. ఇటీవల వరుస ఎన్‌కౌంటర్ల నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర నిఘా విభాగాలు ప్రభుత్వా లకు పలు హెచ్చరికలు, సూచనలు చేశాయి. ఈ నేపథ్యంలో ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు మారుమూల గిరిజన ప్రాం తాలు, అటవీ ప్రాంతాలవైపు వెళ్ళవద్దని అత్యవసర పరిస్థితుల్లో అయితే అదనపు బలగాలతోనే పర్యటనలు కొనసాగించుకోవాలని సూచించారు. దీంతో ఏలూరు జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలు, ఒక పార్లమెంటు నియోజకవర్గం ఉండడం ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో ఒక శాసనసభ స్థానం(పోలవరం) ఉండడం తో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అదనపు భద్రతను కల్పించి ఆయన ముందుగా తలపెట్టుకున్న ఏజెన్సీ ప్రాంతాల్లో పర్యటనలను రద్దు చేశారు. ఎక్కడా అభివృద్ధి పనులకు ఆలస్యం జరగకుండా స్థానిక కూటమి నాయకులే శంకుస్థాపనలు నిర్వహించుకోవాలని సూచ నలు చేయడంతో ఈ విధంగా అభివృద్ధి పనులను చేస్తున్నారు. జిల్లాలో నక్సల్స్/మావోయిస్టుల కదలికలపై గతాన్ని పరిశీలిస్తే పోలవరం, బుట్టాయిగూడెం, కుక్కునూరు, వేలేరుపాడు, జీలుగు మిల్లి అటవీ ప్రాంతాలను, గిరిజన ప్రాంతాలను తమ షెల్టర్ జోన్లుగా వినియోగించుకునే వారు. 2000 సంవత్సరం మార్చి 17న జలతార్ వాగు వద్ద మొట్టమొదటి పోలీసులకు నక్సల్స్‌కు కాల్పులు జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు నక్సల్స్, ఇద్దరు స్పెషల్ పార్టీ పోలీసులు మరణించారు. తర్వాత 2008 వరకూ పలు ఎన్‌కౌంటర్లు జరిగాయి. జిల్లాలో మొత్తం ఎనిమిది ఎన్‌కౌంటర్లు జరిగాయి. ఇందులో ముఖ్య నాయకులతోపాటు ఇతర రాష్ట్రాలకు చెందిన నాయకులు మరణించారు. అప్పటి నుంచి జిల్లాలో ఎక్కడా నక్సల్స్ జాడలేదు. కేంద్ర ప్రభుత్వం నక్సల్స్ రహిత జిల్లాగా గుర్తించింది. అయినప్పటికీ జిల్లాలో పోలీస్ యంత్రాంగం ఏజెన్సీ ప్రాంతాల్లో ముందస్తు చర్యలతో, స్పెషల్ పార్టీ పోలీసులు కూబింగ్ కొనసాగిస్తూనే ఉన్నారు.

తాడేపల్లిగూడెంలో చెత్తపై జరిమానా

తాడేపల్లిగూడెం-నవభూమి:జగన్ ప్రభుత్వ హయాంలో మునిసిపాలిటీల్లో వేసిన చెత్త పన్నును కూటమి ప్రభుత్వం రద్దు చేసింది. ఎన్ని కలలో ఇచ్చిన హామీ నిలబెట్టుకుంది. కాని, పట్టణా ల్లో వాణిజ్య సముదాయాలపై చెత్త పన్ను వేయ డానికి మున్సిపల్ అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ విషయం ఎమ్మెల్యేల దృష్టికి తీసుకువెళితే వారు అంగీకరించడం లేదు. ప్రభుత్వం నుంచి మార్గ దర్శకాలు వస్తేనే పన్ను వసూలు చేయాలని స్పష్టం చేశారు. కాని, తాడేపల్లిగూడెం మునిసిపల్ అధికారులు దూకుడు ప్రదర్శిస్తూ ఇక్కడ చెత్తపై జరిమానాల పేరిట వసూలు చేస్తున్నారు. ఇదే ఇప్పుడు పట్టణంలో హాట్ టాపిక్‌గా మారింది. పట్టించుకునేదెవరు ?చెత్తపై జరిమానా విషయాన్ని వర్తకులు కూటమి నేతల దృష్టికి తీసుకువెళ్లారు. మున్సిపల్ అధికారులను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. అయినా ఫలితం లేకపోయింది. మునిసిపల్ అధికారులు తమ వినతిని పట్టించుకోవడం లేదని గగ్గోలు పెడుతున్నారు. అధికారులు ఏమంటారంటే..రాత్రి పూట రహదారులపై చెత్త లేకుండా శుభ్రం చేసేందుకే ఈ జరిమానాల పేరిట వసూళ్లు చేస్తున్నట్టు అధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా తాడేపల్లిగూడెంలోనే చెత్తపై జరిమానా విధించడం ఎంత వరకు సరైనది అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పుడు ఇదే హాట్ టాపిక్‌గా మారింది.

దొంగనోట్ల చలామణి ముఠా నిందితుడి అరెస్ట్

భీమడోలు-నవభూమి: దొంగ నోట్లను చలామణితో అమాయక ప్రజల్ని మోసగిస్తున్న ముఠా ప్రధాన నిందితుడుని భీమడోలు పోలీసులు అరెస్టు చేశారు. శనివా రం భీమడోలు సర్కిల్ పోలీస్‌స్టేషన్‌లో విలేకర్ల సమావేశంలో డీఎస్పీ శ్రావణ్‌కుమార్ తెలిపిన వివరాలివి.. ద్వారకాతిరుమల మండలం లక్ష్మీపురానికి చెందిన కోడూరి రవితేజ అనే వ్యక్తి ప్రస్తుతం జంగారెడ్డిగూడెంలో నివాసం ఉంటున్నాడని కొంతమంది సభ్యులతో కలిసి ముఠాగా ఏర్పడి దొంగనోట్లు మారుస్తూ ప్రజ ల్ని మోసగిస్తున్నట్టు తెలిపారు. గతనెల 2వ తేదీన ద్వారకాతిరు

నవభూమి
www.navabhoomi.in
9 | విజయవాడ
సోమవారం
09,జూన్,2025

రైల్వేస్టేషన్ అభివృద్ధికి తొలగిన అడ్డంకులు

(విశాఖపట్నం-నవభూమి :విశాఖపట్నం రైల్వేస్టేషన్ పునర్నిర్మాణం పనులకు అడ్డంకులు తొలగిపోయాయి. కాంట్రాక్టర్ కోర్టు వివాదం పరిష్కారమైంది. కొత్త కాంట్రాక్టర్‌కు బాధ్యతలు అప్పగించారు. అక్టోబరు నుంచి పనులు తిరిగి ప్రారంభం కానున్నాయి. అక్కడి నుంచి 18 నెలల్లో అంటే 2027 మే నాటికి పనులు పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.విశాఖపట్నం రైల్వే స్టేషన్‌ను పూర్తిగా అభివృద్ధి చేయాలని రైల్వే మంత్రిత్వ శాఖ 2022లో నిర్ణయించింది. రైల్వే ల్యాండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఆర్ఎల్‌డీఏ) ఈ బాధ్యత తీసుకుంది. అదే ఏడాది జూన్‌లో బిడ్డర్లతో సమావేశం నిర్వహించి ఏ తరహాలో అభివృద్ధి చేయాలనుకుంటున్నదీ వివరించింది. ఆగస్టులో రూ.456 కోట్లతో బిడ్డింగ్ ఖరారు చేసింది. నవంబరు రెండో తేదీన ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయించారు. 36 నెలల్లో పూర్తిచేయాలనేది ఒప్పందం. అంటే అన్నీ సవ్యంగా జరిగితే ఈ ఏడాది నవంబరుకు ఈ ప్రాజెక్టు పూర్తి కావలసి ఉంది. ఇంజనీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ అండ్ కనస్ట్రక్షన్ (ఈపీసీ) విధానంలో ఈ కాంట్రాక్టును ఇచ్చారు. అయితే కాంట్రాక్టర్‌కు, ఆర్ఎల్‌డీఏకు మధ్య విభేదాలు వచ్చాయి. దాంతో వారు కోర్టును ఆశ్రయించారు. పనులు ఆగిపోయాయి.కొత్త డీపీఆర్ తయారీముంబై నుంచి బదిలీపై వచ్చి ఇక్కడ డీఆర్ఎంగా పనిచేస్తూ రూ.25 లక్షలు లంచం తీసుకుంటూ సీబీఐకి దొరికిపోయిన సౌరభ్ ప్రసాద్ ఈ కోర్టు కేసు పరిష్కారానికి కృషిచేశారు. ఆ ఫలితంగా అది కొలిక్కి వచ్చి కొత్త కాంట్రాక్టర్‌కు బాధ్యతలు అప్పగించారు. అయితే అప్పుడు అనుకున్న ప్రకారం కాకుండా ఇంకా అనేక అదనపు పనులు జోడించి కొత్త సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) తయారుచేశారు.

భవనం నిర్మించారు.. మరుగుదొడ్లు మరిచారు

గరుగుబిల్లి-నవభూమి: గరుగుబిల్లి పీహెచ్‌సీలో భవన నిర్మాణం పూర్తిచేసినా మరుగుదొడ్ల నిర్మాణం మరిచిపోయారు. దీంతో ఇక్కడికి వైద్యసేవలకోసం వచ్చే రోగులు, ఆసుపత్రిలో విధులు నిర్వహించే సిబ్బంది ఇబ్బందులకు గురవుతున్నారు.గరుగుబిల్లిలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి భవననిర్మాణం కోసం టీడీపీ ప్రభుత్వం చర్యలుచేపట్టింది. గతంలో నిర్మించిన భవనం శిథిలావస్థకు చేరడంతో వైసీపీ ప్రభుత్వహయాంలో నాడు-నేడు పథకంలో మరమ్మతు లకు అవసరమైన నిధులు మంజూరయ్యాయి. అయితే పనులు ప్రారం భించిన తర్వాత నిధులు సమస్య తలెత్తడంతో అర్ధాంతరంగా నిలిచిపోయాయి.ఈనేపథ్యంలో ప్రస్తుత ప్రభుత్వం నూతన భవన నిర్మాణానికి రూ. 55 లక్షలు నిధులు కేటాయించింది. ఈ నిధులతో భవన నిర్మాణానికి సంబం ధించి పనులు దాదాపుగా పూర్తికావచ్చాయి. గతంలోఉన్న మరుగుదొడ్లు పూర్తిగా పాడయ్యాయి.ఈనేపథ్యంలో నూతనంగా ఆసుపత్రి అదనపు భవ నాలు నిర్మించినా, అవసరమైన మరుగుదొడ్లకు చర్యలు చేపట్టలేదు. దీంతో ఆరోగ్య కేంద్రంలో మరుగుదొడ్లు సౌకర్యం లేక సిబ్బంది అవస్థలు ఎదు ర్కొంటున్నారు.ప్రస్తుతమున్న ఆరోగ్యకేంద్భరం ఇరుగ్గాఉండడంతో పరీక్షలు నిర్వహణ,మందులు నిల్వలకు సరైన సౌకర్యం లేని పరిస్థితి నెలకొంది. చికి త్స నిర్వహణకు వైద్యులకు సరైనసౌకర్యం లేని దుస్థితి నెలకొంది. అయితే ప్రభుత్వం నూతనంగా భవనం నిర్మించినా సిబ్బందికి అవసరమైన మరుగుదొడ్లు సౌకర్యం కల్పించకపోవడంతో ఇబ్బందిపడుతున్నారు.ఆరోగ్యశాఖ అధికారికి వివరించాం మరుగుదొడ్లుసౌకర్యంలేక అవస్థలు ఎదుర్కొంటున్నామని, అవసతి సమస్య కూడా ఉందని వైద్యాధికారి ఎస్.సంతోష్‌కుమార్ తెలిపారు. మరుగుదొ డ్లకు సంబంధించి సెప్టిక్ ట్యాంకు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరో గ్యశాఖ అధికారికి వివరించినట్లు చెప్పారు. ఆర్‌అండ్‌బీ అధికారులు దృష్టి సారించి మరుగుదొడ్ల నిర్మాణానికి చొరవ చూపాలని కోరారు. గతంలో నిర్మించిన కోవిడ్ భవనాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అప్పగించలేదని, సంబంధిత అధికారులు చొరవ చూపి భవనాన్ని ఆరోగ్య కేంద్రానికి అప్ప గించాలని కోరారు. నాడు-నేడు పథకంలో నిధులు మంజూరైనా అసంపూ ర్తిగా పనులు నిలిచాయని, త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.

వాణిజ్య నగరం ప్రయాణం నరకం!

(రాజమహేంద్రవరం-నవభూమి :రాజమహేంద్రవరం నగరంలో ట్రాఫిక్ సమ స్య భయపెడుతోంది..ఎవరిష్టం వారిదే.. ట్రాఫిక్ సిగ్నల్స్ ఉన్నా పనిచేయవు.. పనిచేసినా పట్టిం చుకోరు. పలు చోట్ల ఫుట్‌పాత్‌లు ఆక్రమణ, పార్కింగ్ స్థలాలు లేక పోవడం వంటి సమస్య లతో సిటీ సతమత మవుతోంది. 7 లక్షల జనా భా ఉన్న వాణిజ్య నగరా నికి ప్రతి రోజూ వేలా దిగా బయట నుంచి జనం వచ్చి వెళుతుంటారు. వాహనాలను ఇష్టానుసారం రోడ్లపై పెట్టేస్తున్నారు. ప్రజలు నడవడానికి వీలుగా నిర్మించిన ఫుట్‌పాత్‌లు ఆక్రమించేస్తున్నారు. ఫుట్ పాత్‌లపై వ్యాపారాలు చేస్తున్నారు. లాలా చెరువు రోడ్డులో కార్ల షోరూమ్‌లు, మెకానిక్‌లు తమ వాహ నాలు ఏకంగా ఫుట్‌పాత్‌ల మీదే పార్కింగ్ చేయడం గమనార్హం. ట్రాఫిక్ పోలీసుల విధానం సక్రమంగా ఉన్నట్టు లేదు. ఎవరూ ట్రాఫిక్ సమస్యపై దృష్టి పెట్టడం లేదు. చాలా జంక్షన్లలో ట్రాఫిక్ సిగ్న ల్స్ లేవు. బస్సు రూట్‌లు హైవేకే మళ్లిస్తే ట్రాఫిక్ సమస్య తీరుతుంది. కడియపులంక, వేమగిరి, బొమ్మూ రు, ఫోర్త్ బ్రిడ్జి, దివాన్ చెరువు సెంటర్లలో ట్రాఫిక్ సిగ్నల్స్ అభివృద్ధి చేయవలసి ఉంది. ఫుట్ పాత్‌లు ఆక్రమించే వారి జోలి కి మాత్రం సిటీ ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ వెళ్లక పోవడం గమనార్హం.చిరు వ్యాపారులు మునిసి పల్ సిబ్బంది,సిటీ ప్లానింగ్ డిపార్ట్‌మెంట్, పో లీసు లకు నెలవారీ మామూళ్లు ఇవ్వాల్సిందే. 2027లో గోదావరి పుష్కరాలు వస్తు న్నాయి. ఆలోగానే ట్రాఫిక్ సమస్యకు ఒక పరిష్కారం చూపాల్సి ఉంది. లేదంటే ప్రమాదమే. అధికారులు కాస్త ముందుగా మేల్కొంటే సమస్యను పరిష్కరించే అవకాశం ఉంటుంది. అప్పుడు చేద్దామంటే హడావుడి తప్ప ఏమీ ఉండదు.

ఇబ్బందులు పడుతున్న నడిమిగడ్డపల్లి ఎస్సీ కాలనీ వాసులు

ధర్మవరం-నవభూమి:మండలంలోని నడిమిగ డ్డపల్లి ఎస్సీకాలనీలో దాహం కేకలు వినిపిస్తున్నాయి. కాల నీలో సుమారు 30 కుటుం బాలు జీవనం సాగిస్తున్నా యి. అయితే కాలనీకి సం బంధించిన పంచాయతీ బో రు మరమ్మతులకు గురి కా వడంతో తాగునీటికి కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ప డుతున్నారు. ప్రస్తుతం గ్రామంలో నుంచి తాగునీరు అరకొరగా వస్తుండటంతో... సమీప వ్యవ సాయ పొలాలకు వెళ్లి తెచ్చుకుంటున్నామని కాలనీ ప్రజలు వాపోతున్నా రు. పంచాయతీ బోరుకు మరమ్మతులు చేయించాలని అధికారులకు ఎన్ని సార్లు తెలిపినా పట్టించుకోవడం లేదని గగ్గోలు పెడుతున్నారు. బోరు నుంచి నీరు పుష్కలంగా వస్తుండేదని, మరమ్మతులకు రావడంతో నీటి సమస్య తలెత్తిందంటున్నారు. అధికారులు స్పందించి పంచాయతీ బోరుకు మరమ్మతులు చేయించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.రెండు రోజుల్లో పరిష్కారిస్తాం - రెండు రోజుల్లో బోరు రిపేరీ చేయించి నడిమి గడ్డపల్లి ఎస్సీకాలనీలో తాగునీటి సమస్య పరి ష్కరిస్తాం. ఏ గ్రామంలో తాగునీటి సమస్య ఉండకుండా చర్యలు చేపట్టాం. పంచాయతీ అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటాం.

ప్రశాంత తీరం.. కాలుష్య కల్లోలం

రణస్థలం-నవభూమి :రాష్ట్రంలోనే అత్యధిక తీర ప్రాంతం సిక్కోలు సొంతం. జిల్లాలోని 11 మండలాల పరిధిలో 193 కిలోమీటర్ల మేర తీరప్రాంతం విస్తరించి ఉంది. జిల్లాకు సుదీర్ఘ సముద్ర తీరం వరమే అయినా.. ఒక్కోసారి సముద్రుడి ఉగ్రరూపం ప్రజలను ఇబ్బందుల్లో పెడుతోంది. సుమారు 25 శాతం ఆక్సిజన్‌ను అందించే సముద్రం.. కొన్నిసార్లు విపత్తుల రూపంలో అలజడి సృష్టిస్తోంది. వాతావరణంలో మార్పులు, కాలుష్యపూరిత అంశాల మూలంగా భూతలం మీదుగా వెళ్లాల్సిన రుతుపవనాలు.. సముద్రం మీదుగా సాగుతున్నాయి. దీంతో అలల తీవ్రత పెరగుతోంది. అతివృష్టితో భారీగా వర్షాలు కురుస్తుండడం, వరుస విపత్తులు.. జిల్లా వాసులకు తీరని నష్టాన్ని కలుగజేస్తున్నాయి. తీరప్రాంతం ఆక్రమణలతోపాటు.. కాలుష్యం బారిన పడుతుండడమే ఈ పరిస్థితికి కారణమని పర్యావరణ వేత్తలు స్పష్టం చేస్తున్నారు.తీరంలో సామాజిక అటవీ ప్రాంతంలో 5 వేల ఎకరాలను అక్రమార్కులు ఆక్రమించేశారు. ఈ భూముల్లోనే రొయ్యల చెరువులు వేశారు. జీడి తోటలు సాగు చేస్తున్నారు. తీరానికి 500 మీటర్లలోపు ఎటువంటి నిర్మాణాలు జరపకూడదన్న సీఆర్‌జెడ్ నిబంధన ఉంది. కానీ తీరం చెంతనే 40 గ్రామాలు ఉండడం గమనార్హం. గాలుల తీవ్రత తగ్గించే తాటిచెట్లు, సరుగుడు, నీలగిరి తదితర చెట్లు నరికివేతకు గురవుతున్నాయి. అలల తాకిడికి తట్టుకునే మడ అడవులు, మొగలిపొదలు కనుమరుగవుతున్నాయి. కాలుష్యంతో సముద్రంలో ఆక్సిజన్ ఇచ్చే నిమ్నవృక్ష జాతిగా పిలిచే నాచు నాశనం అవుతోంది. జిల్లాలోని ప్రవహించే వంశధార, నాగావళి, మహేంద్రతనయా, బాహుదా నదుల ద్వారా కాలుష్యం వచ్చి సముద్రంలో కలుస్తోంది. ఇంకోవైపు రణస్థలం, ఎచ్చెర్ల ప్రాంతాల్లో రసాయన పరిశ్రమల కాలుష్యాలు సముద్రంలో చేరుతున్నాయి. ఇటువంటి మానవ తప్పిదాలతో తీరప్రాంతాన్ని పాడుచేసుకుంటున్నాం. సముద్రుడి ఉగ్రరూపానికి మూల్యం చెల్లించుకుంటున్నాం. కాలుష్యం, రసాయనాలు కారణంగా విలువైన మత్స్యసంపదతోపాటు.. అరుదైన ఆలివ్‌రిడ్లే తాబేళ్లు కూడా మృత్యువాత పడుతున్నాయి.విపత్తులతో విలవిల...సాధారణంగా జూన్ నుంచి సెప్టెంబరు వరకూ విపత్తుల కాలం. ఆ సమయంలో తుఫాన్ అన్న మాట వింటే మత్స్యకారులతో పాటు జిల్లా ప్రజలు వణికిపోతారు. ఇప్పటివరకూ వాటితో చవిచూసిన నష్టాలే కళ్ల ముందు కదులుతుంటాయి.1999లో సూపర్ సైక్లోన్ సంభవించింది. ఒడిశాలో తీరం దాటినా ఆ ప్రభావం మన తీరప్రాంతంపై పడింది. ఉద్దానంలో 12 లక్షలకుగాపై కొబ్బరిచెట్లు నేలకొరిగాయి. 20 వేల ఎకరాల్లో జీడితోటలు ధ్వంసమయ్యాయి. ఈ విపత్తు మత్స్యకారుల జీవనోపాధిపై పెను ప్రభావం చూపింది.2004లో సునామీ విధ్వంసం సృష్టించింది. ఒక్కసారిగా రాకాసి అలలు

మత్స్యకారుల గ్రామాల్లోకి చొచ్చుకొచ్చాయి. సముద్రుడి విశ్వరూపం చూసి మత్స్యకారులు హడలెత్తిపోయారు. చాలా రోజుల వరకూ వేటకు వెళ్లాలంటే భయపడ్డారు.2013లో ఫైలిన్ తుఫాను జిల్లాలోనే బారువ వద్ద తీరం దాటింది. ఆ సమయంలో ఈదురుగాలులకు 8 లక్షలకుపైగా కొబ్బరి చెట్లు నేలకొరిగాయి. 8వేల ఎకరాల్లో జీడితోటలు ధ్వంసమయ్యాయి.2014లో సంభవించిన హుద్‌హుద్ సైతం జిల్లాలో విధ్వంసం సృష్టించింది. 3.5 లక్షల కొబ్బరి చెట్లు నేలకొరిగాయి. ఐదు వేల ఎకరాల జీడితోటలకు నష్టం వాటిల్లింది. ఐదువేల మత్స్యకార కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొన్నాయి.2018లో తితలీ తుపాను జిల్లా ప్రజల బతుకులను అతలాకుతలం చేసింది. వందేళ్ల చరిత్రలోనే ఇంతటి విపత్తు ఎన్నడూ చూడలేదు. 1.5లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలైన జీడి, కొబ్బరికి దారుణంగా దెబ్బతీసింది. 11 తీర మండలాల్లోని మత్స్యకారుల జీవన స్థితిగతులను మార్చేసింది.మత్స్యకారుల గణాంకాలు..జిల్లాలో ఇచ్ఛాపురం మండలం డొంకూరు నుంచి రణస్థలం మండలం దోనిపేట వరకూ సముద్ర తీరం విస్తరించి ఉంది. ఇచ్ఛాపురం, కవిటి, సోంపేట, మందస, వజ్రపుకొత్తూరు, సంతబొమ్మాళి, పోలాకి, గార, శ్రీకాకుళం రూరల్, ఎచ్చెర్ల, రణస్థలం మండలాల్లో 164 మత్స్యకార గ్రామాలున్నాయి. లక్షకుపైగా జనాభా ఉన్నారు. మొత్తం 15,375 మంది మత్స్యకారులు వేటకు వెళ్తున్నారు. 65వేల మంది పరోక్షంగా ఉపాధి పొందుతున్నారు. ఇంజన్ ఆధారిత పడవలు 6వేలు ఉన్నాయి. వేట సాగించే రేవులు 120. ఏటా 1,48,302 మెట్రిక్ టన్నుల చేపల ఉత్పత్తి జరుగుతోంది. రూ.800కోట్ల లావాదేవీలు జరుగుతున్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. జిల్లాలో ఫిషింగ్ హార్బర్లు, జెట్టీలు అందుబాటులో లేకపోవడంతో మత్స్యకారులు సంప్రదాయ రీతిలో వేటకే పరిమితమయ్యారు. ఇప్పటికీ నాటు పడవలపై ప్రమాదకర స్థితిలో వేట సాగిస్తున్నారు. స్థానికంగా వేట గిట్టుబాటు గాక జిల్లా నుంచి వేలాదిమంది మత్స్యకారులు చెన్నై, గుజరాత్, ముంబాయి, కోల్‌కత్తా, పారాదీప్ వంటి

సుదూర ప్రాంతాలకు వలస వెళు న్నారు.ఇప్పుడిప్పుడే పురోగతిటీడీపీ ప్రభుత్వ హయాంలో(2014-2019 మధ్య) తీరం వెంబడి రక్షణకు భారీగా మొక్కలు పెంచాలని ప్రణాళిక వేశారు. అలాగే సంతబొమ్మాళి మండలం భావనపాడులో హార్బర్ నిర్మాణానికి టెండర్ల ప్రక్రియ సైతం పూర్తయింది, ఇంతలో ఎన్నికలు రావడం, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో భావనపాడులో హార్బర్ నిర్మాణం నిలిచిపోయింది. వైసీపీ పాలనలో భావనపాడులో కాకుండా.. ఇదే మండలంలోని మూలపేటలో హార్బర్ నిర్మాణానికి అప్పటి సీఎం జగన్ శంకుస్థాపన చేశారు. కానీ పనులు సక్రమంగా సాగలేదు. అలాగే వజ్రపుకొత్తూరు మండలం మంచినీళ్లపేటలో జెట్టీతో పాటు ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెంలో ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి వైసీపీ ప్రజాప్రతినిధులు హడావుడిగా శంకుస్థాపన చేశారు. కానీ పనులు మాత్రం ప్రారంభించలేదు. తాజాగా కూటమి ప్రభుత్వం ఈ పనులపై ప్రత్యేకంగా దృష్టిపెట్టింది. త్వరితగతిన పనులు పూర్తిచేసేలా ప్రణాళిక రూపొందించింది.పర్యాటకంగా అభివృద్ధి చేస్తేనే..ఇంతటి సముద్ర తీరం ఉన్నా.. జిల్లా అభివృద్ధి చెందడం లేదు. తీరాన్ని పర్యాటకంగానూ అభివృద్ధి చేస్తే వేలాదిమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగపడతాయి. 11 తీర మండలాల్లో పర్యాటక ప్రాంతాలు, ఆధ్యాత్మిక కేంద్రాలను అభివృద్ధి చేయాల్సి ఉంది. జిల్లాలో టెక్కలి మండలం తేలినీలాపురం, ఇచ్ఛాపురం మండలం తేలికుంచిలో సముద్ర తీర ప్రాంతానికి దగ్గరగా విదేశీ విహంగ కేంద్రాలు ఉన్నాయి. సంతానోత్పత్తికి అనుకూలమైన వాతావరణం కావడంతో.. ఏటా ఇక్కడకు సైబీరియా, జర్మనీ తదితర ప్రాంతాల నుంచి వేలాది కిలోమీటర్లు ప్రయాణించి విదేశీ పక్షులు చేరుకుంటాయి. ఏడాదిలో సుమారు ఏడు నెలలపాటు ఇక్కడే ఉంటాయి. స్థానికులను కనువిందు చేస్తాయి. గుడ్లు పెట్టి.. సంతానోత్పత్తి తరువాత తిరిగి వెళ్లిపోతాయి. సెప్టెంబరు, అక్టోబరులో ఇక్కడకు చేరుకుని.. మార్చి, ఏప్రిల్‌లో పయనమవుతాయి. ఈ విదేశీ విహంగ కేంద్రాలను పర్యాటకంగా అభివృద్ధి చేస్తే.. మరింత ఆహ్లాదంగా మారనున్నాయి.ప్రజల్లో చైతన్యం నింపాలిజిల్లా వెంబడి తీరం ఉండడం వరం. కానీ అదే సముద్రం ఉగ్రరూపం దాల్చుతుండడంతో ఇబ్బందికరంగా మారుతోంది. అందుకే తీరప్రాంత రక్షణకు ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలి. ప్రభుత్వాల చర్యలతోపాటు ప్రజలు కూడా అవగాహన పెంచుకోవాలి. దీనిపై స్వచ్ఛంద సంస్థలతోపాటు విద్యాసంస్థలు చైతన్యం కలిగించాలి. తీరాన్ని పరిరక్షించుకుంటేనే భావితరాలకు మెరుగైన భవిత ఉంటుందన్న విషయాన్ని గ్రహించాలి.

విద్యార్థుల తల్లిదండ్రులపై రూ.లక్షల్లో భారం

ఒంగోలు-నవభూమి :ఒంగోలులోని బాలాజీనగర్‌కు చెందిన వీరాంజనేయులు తన మనుమడిని ఫస్ట్ క్లాస్ చదివించేందుకు ఓ కార్పొరేట్ స్కూలులో అడ్మిషన్‌కు వెళ్లారు. ఫీజు, బెల్ట్, టై, పుస్తకాలు కలిపి మొత్తం రూ.35వేలు చెల్లించాలనడంతో అవాక్కయ్యారు. యూనిఫాం మాత్రం బయట తీసుకోవాలని చెప్పడంతో ఏం చేయాలో అర్థం కాలేదు. తెలిసిన వాళ్లతో చెప్పించుకుంటే రూ.3వేలు తగ్గిస్తామన్నారు. దీంతో చేసేదేమీ లేక అడ్మిషన్ రాసి వచ్చారు.నగరంలోని విజయనగర్ కాలనీలో నివసించే శ్రీనివాసరావు ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. తన ఇద్దరు పిల్లలను ఓ ప్రైవేటు స్కూలులో చదివిస్తున్నారు. కుమార్తె టెన్త్, కుమారుడు 7వ తరగతి. ఈ ఏడాది పాపకు రూ.30వేలు, బాబుకు రూ.28వేలకు ఫీజు పెంచినట్లు స్కూలు యాజమాన్యం చెప్పింది. ఆర్థిక భారమైనా స్కూలు మార్చలేక అక్కడే కొనసాగించాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.టంగుటూరు మండలం కారుమంచి గ్రామానికి చెందిన శ్రీనివాసరావు కుమారుడు ఇటీవల 10వ తరగతి మంచి మార్కులతో పాసయ్యాడు. ఇంటర్ చేర్పించడానికి ప్రైవేటు కాలేజీకి వెళ్లిన ఆయన ఫీజుల వివరాలు చూసి అవాక్కయ్యారు. డేస్కాలర్‌కు ఏడాదికి రూ.50వేలపైనే అవుతుండగా, హాస్టల్‌లో చేర్చాలంటే అన్నీ కలిపి రూ.లక్షపైనే చెప్పారు. దీంతో అమ్మో.. ఇవేమి ఫీజులు అంటూ అవాక్కయ్యాడు.సామాన్య కుటుంబాల వారు జూన్ వచ్చిందంటేనే భయపడిపోతున్నారు. అమ్మో.. అంటూ నోరెళ్లబెడుతున్నారు. నెలరోజుల వేసవి సెలవుల్లో ఆటపాటలతో ఆనందంగా గడిపిన విద్యార్థులు పుస్తకాలతో కుస్తీ పట్టేందుకు సిద్ధమవుతుండగా, వారి తల్లిదండ్రులు మాత్రం ఆర్థిక ఇబ్బందులను అధిగమించేది ఎలా అని ఆలోచన చేస్తున్నారు. అడ్మిషన్ నుంచి పిల్లలు తరగతి గదిలో అడుగుపెట్టేంత వరకు వారికి లెక్కల పరీక్షే. ఖర్చుల మోతే. జూన్ నెల అనగానే పేద, మధ్యతరగతి కుటుంబాల్లో ఖర్చుల దడ పుడుతోంది. ఏటికేడు పెరుగుతున్న స్కూలు, కాలేజీ ఫీజులు, అందుకు అయ్యే ఇతర వ్యయం తలచుకుంటేనే గుండె గుభేల్‌మంటోంది. ఈనెలలో విద్యా సంస్థల పునఃప్రారంభంతో ఖర్చు తడిసి మోపెడవుతోంది. దీంతో నెలవారీ జీతాలపైనే ఆధారపడి కుటుంబాలు నెట్టుకొచ్చే మధ్యతరగతి వారు లెక్కలతో మల్లగుల్లాలు పడుతున్నారు. ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు ఫీజులు, పుస్తకాలు, బస్సు చార్జీలు, యూనిఫాంలు, యాప్‌ల రూపంలో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి భారీగా వసూళ్లకు దిగడంతో వారు ఆందోళన చెందుతున్నారు.భారీగా ఫీజులుపాఠశాలలు ఈనెల 12 నుంచి పునఃప్రారంభం కానున్నాయి. ప్రైవేటు స్కూలు యాజమాన్యాలు ఒకటో తేదీ నుంచే అడ్మిషన్‌ల ప్రక్రియను ప్రారంభించాయి. అదేసమయంలో తల్లిదండ్రులు ఖర్చులకు భయపడాల్సిన పరిస్థితి వచ్చింది. ముఖ్యంగా పిల్లలు స్కూలులో అడుగు పెట్టాలంటే పుస్తకాలు, నోట్‌బుక్కులతోపాటు, బ్యాగు, దానికితోడు లంచ్ బాక్స్, పెన్ను, పెన్సిల్ నోట్ బుక్స్.. ఇలా ఒకటేమిటి రకరకాలు కొనుగోలు తప్పనిసరి. గతంలో విద్యార్థులు కావలసిన పుస్తకాలు తమకిష్టమొచ్చిన చోట కొనుక్కునేవారు. అయితే ఇప్పుడు పాఠశాలల పంథా మారింది. పెన్సిల్ దగ్గర నుంచి పుస్తకాల వరకు, బెల్టు, టై, షూస్, యూనిఫాం అన్నీ ఆయా స్కూళ్లలోనే కొనాలి. దీంతో ఒక్కో విద్యార్థికి సుమారు రూ.10వేలకుపైనే ఖర్చు కళ్ల ముందు కనిపిస్తోంది. ఇక ఏటా పెరుగుతున్న ఫీజులతో అదనంగా మరో రూ.25వేలు కట్టాల్సి వస్తోంది. ఒకవైపు ఆర్థికభారం.. మరోవైపు పిల్లల భవిష్యత్ కోసం మౌనంగానే ముందడుగు వేస్తున్నారు.ఒక్కో కుటుంబంపై రూ.వేలల్లో భారం మధ్యతరగతి కుటుంబాలది ఎపుడూ లెక్కల పుస్తకమే. ఒకవైపు నిత్యావసర సరుకులు, వివిధ అవసరాల ఖర్చులు అడ్డగోలుగా పెరిగిపోయాయి. దీంతో ఏనెలకానెల ఆదాయ, వ్యయాలపై ఆచితూచీ అడుగులు వేస్తున్నవారిలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, రోజువారీ కూలీలు ఉన్నారు. అయితే చదువు విషయంలో పేద, మధ్య తరగతి అనే భేదం లేదు. సాధారణ రోజుల్లోనే ఒక చిన్న కుటుంబం ఇంటి అవసరాలకు సుమారు రూ. 25 నుంచి 30వేల వరకు ఖర్చవుతోంది. ఈనెలలో ఇంటి అవసరాలను పక్కన పెడితే కేవలం పిల్లల స్కూలు కోసం ఒక్కొక్కరికీ సుమారు రూ.30వేల నుంచి రూ.50వేల వరకూ ఖర్చుచేయాల్సి వస్తుందని వాపోతున్నారు. అయితే ఒకరితో సరిపెట్టుకునే అంశం కాదని, ఇంట్లో ఇద్దరు పిల్లలు ఉంటే ఇక అంతే.. జూన్‌లో లక్ష రూపాయలకుపైనే ఖర్చు చేయాల్సి వస్తుందని ఆవేదన చెందుతున్నారు.

తాటిమాను గుంతలో తాగునీటి ఎద్దడి

నంబులపూలకుంట-నవభూమి : మండలంలోని తాటిమాను గుంత గ్రామంలో 20రోజులకు పైగా తాగునీటి ఎద్దడి నెలకొందని, పట్టించుకునే వారు లేరని గ్రామస్థులు వాపోతున్నారు. గ్రామంలో వంద కుటుం బాలున్నాయి. అందరూ వ్యవసాయ పనులు, కూలి పనులకు వెళ్లేవారే. గ్రామంలోని రక్షిత తాగునీటి బోరు మోటారు దాదాపు ఇరవై రోజుల క్రితం కాలిపోయింది. బోరులో నుంచి మోటారు, పైపులు బయటకు తీసి 20 రోజులకు పైగా అవుతోంది. దీంతో తాగునీటికి, పశువుల దాహార్తి తీ ర్చేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు తెలుపుతున్నా రు. అధికారులు, పాలకులు పట్టించుకోవడంలేదని ఆవేదన చెందారు. దీంతో కరెంటు వచ్చినప్పుడు గ్రామానికి చెందిన లక్ష్మయ్య, నరసింహులు అనే రైతుల వ్యవసాయ బోర్ల వద్దకు వెళ్లి బిందెలతో నీటిని తెచ్చుకోవాల్సి వస్తోందని వాపోతున్నారు. ఆ సయమంలో కూలికి వెళ్లినా, ప?శువులను మేత తొలుకెళ్లినా తాగునీటి కోసం తిప్పలు తప్పవంటున్నారు. దీంతో ఇంటికొక మనిషిని కేటాయించి అరకొరగా నీటిని తెచ్చుకుని కాలం వెళ్ల దీస్తున్నామంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

నష్టాల బాటలో బూడిద గుమ్మడి రైతులు

గాండ్లపెంట-నవభూమి: మండల వ్యాప్తంగా పలువురు రైతులు బూడిద గుమ్మడి పంట సాగుచేశారు. అయితే ఈ యేడాది ధరలు లేకపోవడంతో తీవ్రంగా నష్ట పోయామని రైతులు వాపోతున్నారు. రబీలో వ్యవసాయ బోర్ల కింద తీగజాతి బూడిదగుమ్మడిని సాగుచేశారు. గతయేడాది మంచి లాభాలు రావడంతో, ఈ యేడాది కూడా ఆశించిన ధరలు ఉంటాయని ఎంతో భావించారు. దీంతో రైతులు మండలంలో దాదాపు 400 ఎకరాలకుపైగా బూడిద గుమ్మడి సాగుచేశారు. పంట సాగు కోసం ఎకరాకు రూ. 30వేలు ఖర్చు చేసినట్లు రైతులు తెలుపుతున్నారు. అయితే ఈ యేడాది ధరలు పూర్తిగా పతనం కావడంతో రైతులు కాయలను పొలాల్లోనే వదిలేశారు. ప్రస్తుత ధరలతో పెట్టబడులు కూడా రాకపోవడంతో నష్టాల ఊబిలో కూరుకుపోయామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బూడిదగుమ్మడి పంట సాగుచేసి, నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

విశాఖ రైల్వే జోన్ ప్రక్రియ వేగవంతం: ఎంపీ

విజయనగరం-నవభూమి: విశాఖ రైల్వేజోన్ ప్రక్రియ మరింత వేగవంతం కానుందని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. రైల్వేజోన్‌కి సంబం ధించి జీఎంని నియమించడం హర్షణీ యమన్నారు. శనివారం పార్టీ కార్యాలయం (అశోక్ బంగ్లా)లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉత్తరాంధ్రకు జోన్ కేటాయించడం పట్ల ప్రధాని

మోదీకి, ఈ విషయంలో ఎంతో కృషి చేసిన సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడుకి ఆయన ధన్యవాదాలు తెలిపారు. 2019 నుంచి 2024 వరకూ అధికారం వెలగబెట్టిన వైసీపీ రైల్వే జోన్ గురించి, ఉత్తరాంధ్ర అభివృద్ధి గురించి పట్టించుకోలేదన్నారు. ఉత్తరాంధ్రలో వ్యవసాయానికి ప్రాధాన్యం ఇస్తూనే, మరోవైపు పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబు ప్రణాళిక సిద్ధం చేశారన్నారు. కరోనా ఉందని మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి చెబుతున్నారని.. అలాంటపుడు వెన్నుపోటు నిరసనలు ఎలా చేశార